




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com








సంపుటి 18 | సంచిక 153
మంగళవారం | 25 మార్చి 2025 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. ఏకాదశి రా.11.48, శ్రవణం రా.12.19, వర్జ్యం తె.4.13 నుంచి 5.47 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

### లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు



5లో

- 1,078 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 307 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4.61 శాతం లాభపడ్డ ఎన్టీపీసీ షేరు విలువ

### విద్యార్థి వీసాలకు
## అమెరికా కత్తెర



6లో

- 41 శాతం దరఖాస్తుల తిరస్కరణ

విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలోఉన్నతవిద్య అభ్యసించేందుకు మరింత ఎక్కువ ఇష్టపడుతుంటారు. అలా చాలా దేశాలనుంచి ఏటా ఎంతోమంది విద్యార్థులుఅగ్రరాజ్యానికి వెళ్తుంటారు.

### రాష్ట్రంలో నీటి ఎద్దడి
# ఎదుర్కొందాం

- ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలి
- ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలి
- పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం
- పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలి...తాగునీరు అందుబాటులో ఉంచాలి
- వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



2లో

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు.

### నాగపూర్ అల్లర్ల నిందితుడి
# ఇళ్లు కూల్చివేత

- సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేయడంతో ఉద్రిక్తత
- ఫహీమ్‌ఖాన్ సహా ఆరుగురిపై దేశద్రోహం కేసు నమోదు
- కీలక నిందితుడు ఫహీమ్‌ఖాన్ అక్రమ కట్టడాలపై బుల్డోజర్ చర్య

నాగపూర్‌లో ఇటీవల చెలరేగిన హింసకు కారణమైన కీలక నిందితుడు ఫహీమ్ ఖాన్ కు చెందిన అక్రమ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది. సోమవారం ఉదయం అతడి రెండతస్థుల నివాసంతో పాటు మరికొన్ని అక్రమ నిర్మాణాలను నాగపూర్ మున్సిపల్శాఖ అధికారులు కూల్చివేశారు.



6లో

### బలభద్రపురంలో 31న వైద్య బృందాలతో
## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలో 31 వైద్య బృందాలతో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్



2లో

### ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్
# యూనివర్సిటీ!

- జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఒప్పందం
- రూ.1,300 కోట్లు పెట్టుబడి పెట్టనున్న జిఎన్‌యూ
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఓయూ

రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో అమరావతిలో ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.



2లో

### మామిడి రైతులకు సబ్సిటీ రుణాలు
## కూటమి ప్రభుత్వం

- మామిడి పరిశోధనలు రైతులకు లాభసాటిగా ఉండాలి
- రూ. 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి
- నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి
- సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయ నున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.



2లో

### మొదటి దశలో 20 లక్షల
## కుటుంబాలకు ప్రయోజనం

**ఉగాది రోజున అమరావతిలో పీ4 ప్రారంభం**

- సంపన్నులు - పేదలను ఒకేచోటకు చేర్చడమే లక్ష్యం
- ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చు
- అండగా నిలిచేవారు మార్గదర్శి - లబ్ధి పొందేది బంగారు కుటుంబం
- 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది సంకల్పం
- పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు



2లో

రాష్ట్రంలో సంపన్నవర్గాల వారు పేదలకు సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం పీ4 విధానం ద్వారా ప్లాట్‌ఫామ్ నిర్మిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### బంగ్లాదేశ్‌లో ఏం
## జరుగుతుంది



6లో

- ఢాకాలో భారీగా ఆర్మీ..
- కీలక ఆదేశాలు జారీ చేసిన బంగ్లా ఆర్మీ చీఫ్..
- మహ్మద్ యూనస్పై తిరుగుబాటు..?

బంగ్లాదేశ్లో పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

### వినియోగదారుల హక్కులకు
## భరోసా కల్పిస్తాం

- విజయవాడలో కొత్త అదనపు వినియోగదారుల ఫోరం బెంచ్ ప్రారంభం
- విస్తృతంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తాం
- రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.




2లో

### ఏప్రిల్ 30న
# చందనోత్సవం

- ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- సింహాద్రి అప్పన్న సన్నిధిలో మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన నవనారసింహ క్షేత్రాల్లో ఒకటైన సింహాచల శ్రీ వరాహ స్వామి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం మరింత అభివృద్ధి చేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విశాఖ పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రసిద్ధ సింహాచలం క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ద్వారా చేపడుతున్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు.



2లో

# బలభద్రపురంలో 31న వైద్య బృందాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



అమరావతి,24 మార్చి: తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలో 31 వైద్య బృందాలతో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి శాసన సభ్యులు బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవవడంతో పాటు మరణాలు కూడా సంభవిస్తున్నట్లు సభ దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. అందుకనుగుణంగా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో సమగ్ర క్యాన్సర్ సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈఅంశంపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ఇప్పటికే నవంబర్, 2024 నుండి నోటి, రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ చేసే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహిస్తోందని ఇప్పటికే 47% జనాభాను కవర్ చేయడం జరిగిందని తెలిపారు. బలభద్రపురం గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకై 31 వైద్య బృందాలను నియమించగా వారిలో బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తలు (లు), సహాయక నర్సులు (లు), మరియు గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలు (లు) ఉన్నారు. వీరికి ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (లు) వైద్యులు మరియు కాకినాడ వైద్య కళాశాల,జీఎస్ఎల్ వైద్య కళాశాల నిపుణులు తగిన సహాయం అందిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ ఆందోళనకర స్థాయిలో లేదని కావున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. పింక్ రిబ్బన్ కార్యక్రమం ద్వారా క్యాన్సర్ పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. బలభద్రపురం గ్రామంలో 3,500 గృహాలుండగా 10,800 మంది జనాభా ఉండగా వైద్య బృందాలు 2025 మార్చి 22 మరియు 23 తేదీలలో 8,830 మంది వ్యక్తులను కవర్ చేస్తూ 2,803 గృహాలను సర్వే చేయడం జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా అనుమానిత క్యాన్సర్ కేసులను గుర్తించడం,గత మూడేళ్ళుగా క్యాన్సర్ వల్ల సంభవించిన మరణాలను నమోదు చేయడం వంటివి చేస్తున్నారన్నారు.

# రాష్ట్రంలో నీటి ఎద్దడి ఎదుర్కొందాం

● ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలి ● ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలి ● పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం ● పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలి...తాగునీరు అందుబాటులో ఉంచాలి ● వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



అమరావతి, మార్చి 24 : రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**పసుగ్రాసం కొరత లేకుండా చర్యలు**

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి...వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరువున మజ్జిగ అందించామని....ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

**పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు**

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు...వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని...తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల భారినపడకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు సబ్సిటీ రుణాలు
# అందిస్తున్న కూటమి ప్రభుత్వం



నూజివీడు,మార్చి:24 నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయ నున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పధకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభివృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన ఎయిర్ కార్గో సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు.

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ!

● జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఒప్పందం
● రూ.1,300 కోట్లు పెట్టుబడి పెట్టనున్న జిఎన్‌యూ
● మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఓయూ



అమరావతి(24-3-2025): రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్ర లో ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ () ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ ()తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జిఎన్ యు, ఎపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ఉన్నతవిద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్ పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన విద్య, సాంకేతికలను అందించడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రోగ్రామ్ లలో ముఖ్యంగా టెక్నాలజీ, బిజినెస్, ఆరోగ్య హెల్త్ కేర్ లలో జిఎన్ యు నైపుణ్యాలను అందిస్తుంది. అధ్యాపకులు, విద్యార్థుల నడుమ నాలెడ్జి షేరింగ్ ను సులభతరం చేయడం, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ప్రపంచ విద్యా వ్యవస్థల అభ్యసన విధానాలపై అవగాహన కల్పిస్తుంది. అంతర్జాతీయంగా ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా పాఠ్యాంశాలను ఆధునీకరించడం, మెరుగుపర్చడంతోపాటు ఏఐ వంటి రంగాల్లో ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు జిఎన్ యు శిక్షణ ఇస్తుంది. ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు, ఆవిష్కరణల ఆధారిత ప్రాజెక్టులకు అవకాశాలను కల్పిస్తుంది. రాష్ట్రంలో సాంకేతిక విద్య, పారిశ్రామిక పురోగతికి దోహదం పడుతుంది. వంటి ప్రపంచస్థాయి సంస్థలతో సంబంధాలు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా నైపుణ్యాలు, అర్హతలతో కూడిన విద్యార్థులను సన్నద్ధం చేసి... జాతీయ, అంతర్జాతీయస్థాయి ఉపాధి అవకాశాలకు ఊతమిస్తుంది. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జిఎన్ యు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జిఎన్ యు వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్రాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గౌడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఛైర్మన్ ష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్త, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయం అందించే చేతులకు వేదిక పీ4



అమరావతి, మార్చి 24 : రాష్ట్రంలో సంపన్నవర్గాల వారు పేదలకు సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం పీ4 విధానం ద్వారా ప్లాట్‌ఫామ్ నిర్మిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉగాది రోజున ప్రారంభించే జీరో పావర్టీ పీ4 విధానంపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సాయం అందించేందుకు ఎవరైనా ముందుకు రావొచ్చని, ఎవరినీ ఇందుకోసం ఒత్తిడి చేయొద్దని అధికారులకు సూచించారు. ఎన్నారైలు కూడా పీ4లో భాగస్వాములు కావొచ్చని...గతంలో తన హయాంలో చేపట్టిన జన్మభూమి తరహాలోనే పీ4 కార్యక్రమానికి కూడా ప్రజాదరణ వస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు. పేదలకు మద్దతుగా నిలిచేందుగా స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. పీ4 విధానంలో ప్రభుత్వ పాత్ర కేవలం ఇరువర్గాలను ఒక వేదికపైకి తీసుకురావడమేనని, ప్రభుత్వం తరవున ఎవరికీ అదనపు సాయం ఉండదని చెప్పారు. ఉన్నతవర్గాల వాళ్లు సాయానికి ముందుకొచ్చేలా వారిలో స్ఫూర్తి నింపాలని ముఖ్యమంత్రి అన్నారు. లబ్ధి పొందేవారిని బంగారు కుటుంబంగా, సాయం చేసే వారిని మార్గదర్శిగా పిలవాలని సూచించారు. బంగారు కుటుంబానికి ఎంపికలో ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీల్లేదని చెప్పారు. గ్రామసభ, వార్డు సభలు నిర్వహించడం ద్వారా తుది జాబితా రూపొందిస్తే వివాదరహితంగా ఉంటుందని అన్నారు. పీ4 కార్యక్రమానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాల ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఎటువంటి సంబంధం లేదని సీఎం అన్నారు. పీ4 కార్యక్రమం అనేది సమాజంలో అత్యంత వెనకబడిన వర్గాలకు చేయూతనిచ్చేందుకు చేపట్టిన కార్యక్రమం అని అన్నారు. పీ4, ప్రభుత్వ పథకాల అమలుకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రజల్లో ఎలాంటి అనుమానాలకు అధికారులు తావివ్వకూడదని తెలిపారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒకరైనా హాజరయ్యేలా, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పేదరిక నిర్మూలన - జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్యం చేరే వరకు పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది.

# వినియోగదారుల హక్కులకు భరోసా కల్పిస్తాం




● విజయవాడలో కొత్త అదనపు వినియోగదారుల ఫోరం బెంచ్ ప్రారంభం ● విస్తృతంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తాం ● రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి, మార్చి 24 : వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ సిటీ సివిల్ కోర్టు సెంటర్ లో వినియోగదారుల కమిషన్ రెండో అదనపు బెంచ్ ను సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ భవనం రెండో అంతస్థులో మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, ఫోరం చైర్మన్, బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతలేని సరుకులు, కాలం చెల్లిన వస్తువులు అమ్ముతూ వినియోగదారులను మోసం చేసే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో వినియోగదారుల హక్కులకు వేదికగా ఈ అదనపు బెంచ్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తగిన సమాచారం అందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగదారుల ఫోరం కేసుల పరిష్కారం మరియు వినియోగదారులకు పరిహారం అందించడంలో చాలా ముందుందన్నారు. రాష్ట్రంలో 1,33,736 కేసులు వినియోగదారుల ఫోరంలో నమోదు చేస్తే చాలా వరకు వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. వినియోగదారుల జిల్లా ఫోరం లో రూ. 50 లక్షల విలువ వరకు, రాష్ట్ర ఫోరంలో రూ. 2 కోట్ల విలువ వరకు కేసులు నమోదు చేయవచ్చన్నారు. వినియోగదారుడే రాజు అని, ప్రజలు ఎవర్నీ చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో డిజిటల్ క్యాంపెయిన్ ను స్కూల్స్, కాలేజీల్లో ప్రచారం చేస్తామన్నారు. వినియోగదారుల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగదారులకు గతంలో చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ఇప్పుడు విజయవాడలో వినియోగదారుల హక్కుల కోసం అదనపు బెంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వినియోగదారుల హక్కులను కాపాడటంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, విజయవాడ వినియోగదారుల అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సీహెచ్. కిషోర్, సభ్యులు కే.శశికళ, బెజవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివ రామ ప్రసాద్, అధ్యక్షులు కె. చంద్రమౌళి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుల సీహెచ్. అజయ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సోము కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం దేశానికే ఆదర్శం
## సంక్షేమంలో వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు



వయోవృద్ధుల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధుల మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు మంత్రి అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం మరియు స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ, విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం ధృవపత్రాల జారీ, ప్రధాన మంత్రి దివ్యాస కేంద్రాల (పిఎమ్‌డికెలు) స్థాపన మరియు ఉపకరణాల సరఫరా. వివిధ అభివృద్ధి పథకాలు/కార్యక్రమాలలో 5% రిజర్వేషన్ల అమలు, వసతి గృహాలు, కళాశాలల్లో విద్య నభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ౹్రా మోడ్‌లో పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమీక్షించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ....వయోవృద్ధులు,విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమంతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇంటికి దూరంగా ఉంటూ వివిధ ప్రాంతాల్లో వసతి గృహాలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్దులకు ఫించన్ నేరుగా వారిఖాతాల్లోనే జమచేస్తాం. నిజమైన లబ్దిదారులకు ఫించన్ అందించడమే లక్ష్యంగా ఫించన్ల వెరిఫికేషన్ జరుగుతోంది. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఫించన్ తొలగించం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యం. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో 5 ప్రధానమంత్రి దివ్యాస కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వీటిని విజయవాడ, విశాఖ, ఒంగోలు, తిరుపతి, కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చాం. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంధ విద్యార్దులకు వచ్చే విద్యా సంవత్సరం మొదట్లోనే బ్రెయిలీ లిపి పుస్తకాలు అందిస్తామన్నారు. ఆటిజం విద్యార్దులు తల్లితండ్రులకు సైకాలజిస్టుల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పిస్తామని మంత్రి తెలిపారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు నిర్మిస్తున్నామని,అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వయో వృద్ధుల హక్కులపై వారికి అవగాహన కల్పించటంతో పాటు చట్టాల్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఒంటరిగా నివాసం ఉంటున్న వయోవృద్ధుల వివరాలు పోలీసు శాఖ సేకరించి గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. వయోవృద్ధులందరికీ డిజిటల్ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్టు మంత్రి తెలిపారు.

# సింహాద్రి అప్పన్న సన్నిధిలో మంత్రి కందుల దుర్గేష్

● ఏప్రిల్ 30న జరిగే స్వామి చందనోత్సవం నాటికి ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ ● భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



సింహాచలం: రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన నవనారసింహ క్షేత్రాల్లో ఒకటైన సింహాచల శ్రీ వరాహ స్వామి అధ్యాత్మిక క్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం మరింత అభివృద్ధి చేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విశాఖ పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రసిద్ధ సింహాచలం క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ద్వారా చేపడుతున్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ పర్యాటకాభివృద్ధికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండి మంచి సపోర్ట్ ఉందని తెలుపుతూ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. సకాలంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశిం చారు. నాణ్యత విషయంలో పొరపాట్లు దొర్లితే సహించేది లేదని హెచ్చరించారు. ఏప్రిల్ చివర్లో జరిగే చందనోత్సవం కార్యక్రమానికి క్యూ లైన్ పనులు, టాయి లెట్స్, బాత్ రూమ్స్ తదితర పనులు పూర్తి చేయగలిగితే భక్తుల తాకిడిని నియంత్రించవచ్చన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మే నాటికి పనులు పూర్తి చేసి భక్తులకు పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని తెలి పారు. గతంలో సింహాచలం దర్శనానికి వచ్చే భక్తులు కేవలం దర్శనం మాత్రమే చూసుకొని వెనుదిరిగేవారన్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలను చూసేందుకు అవసరమైన వసతులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం సింహాచలంకు వచ్చే భక్తులు దర్శనంతో పాటు నాలుగైదు రోజులు ఉండి చుట్టు ప్రక్కల ప్రదేశాలను చూసే విధంగా టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసి హోటల్స్, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. విశాఖలో బీచ్, అడ్వెంచర్, ఎకో, క్రూయిజ్ టూరిజం ప్రక్రియలను పర్యాటకులు అనుభవించేలా చర్యలు తీసుకుం టు న్నామన్నారు. లంబసి ంగిలో మంచి రిసార్ట్స్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. బొర్రా గుహలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. పదుల సంఖ్యలో థీమాటిక్ అప్రోచ్ లతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతమున్న ప్రసాద్ స్కీంలో క్యూ కాంప్లెక్స్, ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా బట్టలు మార్చుకునే గదులు,స్నానాలు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. వసతి కల్పన ఇందులో పొందుపరచలేదన్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన కెఫ్టేరియా ఉందన్నారు. భవిష్యత్ లో వేరే స్కీం లో వసతి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాద్ స్కీం నిధుల విషయంలో ప్రభుత్వాల మార్పుతో, పనుల ప్రదేశాల మార్పు వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. నిధుల రాక కోసం పనులు పూర్తి చేసినట్లుగా యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నిధుల విడుదలకు ఏ ఇబ్బందిలేదన్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
25 మార్చి 2025





# మరో 3రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: గత కొద్దిరోజుల నుంచి వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు

## టీటీడీ ఉద్యోగులకు 3 నెలలకోసారి సుపథం టికెట్లు

# ఒక్కో ఉద్యోగికి ఆరు టికెట్లు



- రూ.5258.68 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం
- రాష్ట్రాల రాజధానుల్లో ఆలయాలు నిర్మించాలని నిర్ణయం
- ఇతరదేశాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించాలని ట్రస్ట్ ఏర్పాటు
- త్వరలో వీఐపీ బ్రేక్ దర్శన వేళల్లో మార్పులు
- శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కమిటీ ఏర్పాటు

అమరావతి : తిరుమలలో ఉద్యోగం చేస్తున్న శాశ్వత ఉద్యోగులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి స్వామిని దర్శించుకునే అవకాశం కల్పించనుంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి సోమవారం సమావేశమైంది. ఈ సమావేశంలో బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుమల దేవస్థాన ఆస్తులు, ఉద్యోగులు చాలాపై ఈ నిర్ణయాలు ప్రభావం చూపనున్నాయి. తిరుమలలో ఉద్యోగాలు చేస్తున్న శాశ్వత ఉద్యోగులకు ఇప్పటి వరకు ఏడాదికి ఒకసారి మాత్రమే దేవుని దర్శన భాగ్యం కలిగేది. ఇప్పుడు దాన్ని ప్రతి మూడు నెలలకోసారి మార్చారు. సుపథం దర్శన స్కీమ్ కింద తిరుమలలో శాశ్వత ఉద్యోగం చేసే వారు మూడు నెలలకోసారి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవచ్చు. ఒక్కో ఉద్యోగికి ఆరు టికెట్లు ఇస్తారు. తిరుమలలో దుకాణాలు నిర్వహించే వాళ్లకు కచ్చితంగా లైసెన్స్ ఉండాలని తెలిపారు. అలా లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తున్న వారిని ఖాళీ చేయిస్తామన్నారు. ఈ విషయంలో చాలా కఠినంగా ఉంటామని టీటీడీ ఛైర్మన్, ఈవో స్పష్టం చేశారు. 2025-26 సవంత్సరానికి రూపొందించిన రూ.5,258.68 కోట్ల బడ్జెట్ను టీటీడీ పాలకమండలి ఆమోదించింది.

ఇతర దేశాల్లో ఆలయాల నిర్మాణానికి కూడా టీటీడీ ఓకే : విదేశాల్లో ఉన్న భక్తులు, అక్కడి ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఇతర దేశాల్లో ఆలయాల నిర్మాణానికి కూడా టీటీడీ ఓకే చెప్పింది. దీని కోసం ప్రత్యేకంగా ట్రస్టు ఏర్పాటు చేయలని నిర్ణయించింది. దేశ, విదేశాల్లో కూడా టీటీడీకి భారీగా ఆస్తులు ఉన్నాయి. వాటిలో కొన్ని న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కొని కోర్టుల్లో మూలుగుతున్నాయి. వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. తిరుమలలో ఉన్న హిందూయేతర ఉద్యోగుల తొలగింపునకు ఓకే చెప్పింది. ఇటీవల చంద్రబాబు నాయుడు చెప్పినట్టు దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయం నిర్మించనుంది. దీని ఏడాది కాలంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తీర్మానించింది. శ్రీనివాస సేవా సమితి పేరుతో స్వామి వారికి కైంకర్యాల సామగ్రి సరఫరాలో అక్రమాలు జరిగాయని టీటీడీ గుర్తించింది. ఈ అక్రమాలపై కూడా విచారణకు ఆదేశించింది. పోటు కార్మికులకు మరింత మెరుగైన వైద్య సహాయంతో పాటు జీతం పెంపుపై అంశం పరిశీలనలో ఉన్నట్టు ఛైర్మన్ వెల్లడించారు.

ఆలయాల నిర్మాణాలకు టీటీడీ ఆర్థిక సాయం : గ్రామాల్లో అర్థాంతరంగా ఆగిన ఆలయాల నిర్మాణాలకు టీటీడీ ఆర్థిక సాయం చేయనుంది. కొడంగల్, కరీంనగర్, ఉపమాక, అనకాపల్లె, కర్నూలు, ధర్మవరం, తలకోన, తిరుపతి గంగమ్మ ఆలయాల పునః నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించనున్నారు. వీటితోపాటు తితిదే మూలాలున్న వివిధ ప్రాంతాల్లోని ఆలయాల పునరుద్ధరణకు కూడా టీటీడీ ఓకే చెప్పింది. శ్రీవారి అన్నప్రసాదాలకు ఆర్గానిక్ ఉత్పత్తులకు డొనేట్ చేసే దాతల పాసు బుక్కులు రద్దు చేశారు. తిరుమలలోని వీఐపీ, నాన్ వీఐపీ అతిథి గృహాల్లో కొన్నింటి పునః నిర్మాణం ఆధునికీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలిపిరి వద్ద సైన్స్ సిటీ, మ్యూజియం ఏర్పాటుకు కేటాయించిన 20 ఎకరాలు రద్దు చేశారు. వృద్ధులు, ప్రత్యేక ప్రతిభావంతులకు ఆఫ్లైన్లో శ్రీవారి దర్శనం కల్పించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించనున్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు ఉదయం 5.30 గంటలకు శ్రీవారి బ్రేక్ దర్శనం సమయం మార్చే అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకున్నారు. గతంలో ఇలాంటి దర్శనం ఉండేది. తర్వాత తీసేశారు. టిటిడి కళాశాలలో గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న 151 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయనున్నారు. పాత ఆగమ సలహామండలిని రద్దు చేసిన టీటీడీ కొత్త మండలి ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులకు రూ.కోటి మంజూరుకు చేశారు. సమావేశానికి ముందు టీటీడీ ఆస్థాన విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## మైనార్టీల సంక్షేమ నిధులు తక్షణమే ఆపాలి

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి మైనార్టీ సంక్షేమ నిధుల దుర్వినియోగాన్ని తక్షణమే ఆపాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ ఎన్ సుభాష్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్వీ సుభాష్ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ నిధులను దుర్వినియోగం చేస్తోందని పౌర సమాజం వ్యక్తం చేసిన ఆందోళనకు బిజెపి మద్దతు తెలిపింది. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందుల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించడం బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ ఎన్వీ సుభాష్ కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పౌర సమాజం అభిప్రాయాలను గౌరవించాలని, సంక్షేమ నిధులను లక్ష్యబద్ధంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా సర్వత్, కాంగ్రెస్ పార్టీ సభ్యుడు సలీం అల్విందీ, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ రఫీ వంటి వివిధ రంగాల ప్రముఖులు ఉన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ సంక్షేమ నిధుల సరైన వినియోగానికి అనుకూలమని, అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్న వేళ రూ.70 కోట్ల నిధులను ఇఫ్తార్ కోసం ఖర్చు చేయడం అన్యాయమని సుభాష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థికంగా బలంగా ఉంటే అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టొచ్చు. కానీ, ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక సంక్షోభాన్ని అంగీకరించిన సమయంలో ఈ విధమైన ఖర్చులు సమంజసం కావు అని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ హర్షద్ షేక్ చేసిన వ్యాఖ్యలను బిజెపి తప్పుబట్టింది. గత 10 ఏళ్లుగా ఇలాంటి ఖర్చు జరుగుతోందని సమర్థించడం సరికాదని సుభాష్ పేర్కొన్నారు. ఇంతకాలంగా ఒక తప్పు జరిగిందని అర్థం, అది ఎప్పటికీ కొనసాగాలి అనే కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ నిధులు పారదర్శకంగా, లక్ష్యబద్ధంగా వినియోగించాల్సిన అవసరాన్ని మరొక్కసారి నొక్కిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించి, అసలైన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్వీ సుభాష్ డిమాండ్ చేశారు.



# హోంమంత్రి అనితకు శుభాకాంక్షల వెల్లువ

- సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యమయిన నియోజకవర్గ యువత
- ఘనంగా హోంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు
- మెగా రక్తదాన,వైద్య శిభిరం ద్వారా 300 మంది రక్తదానం
- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పాయకరావుపేట, అనకాపల్లి నాయకులు, కార్యకర్తలు
- పేదలకు దుస్తులు , క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల పంపిణి
- నక్కపల్లి హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో పండగ వాతావరణం
- ఎస్.రాయవరం రేవుపోలవరం తీరంలో ఆకర్షణగా హోంమంత్రి అనిత సైకత శిల్పం

నక్కపల్లి, అనకాపల్లి, మార్చి, 24; రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు నక్కపల్లిలోని ఆమె క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎస్.రాయవరం రేవుపోలవరం తీరంలో ఆకర్షణగా తీర్చిదిద్దిన సైకత శిల్పం వద్ద ఆమె జన్మదిన వేడుకలు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలోని సోదరుడు అడివిరాజు నేతృత్వంలో మత్స్యకార కుటుంబసభ్యుల మధ్య హోంమంత్రి కేక్ కట్ చేశారు. ఉదయాన్నే ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి హోంమంత్రి అనిత వేదపండితుల ఆశీర్వచనం పొందారు. నియోజకవర్గం, జిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు హోంమంత్రి అనిత అభిమానులు కేక్ లు కట్ చేసి సంబరాలు జరువుకున్నారు. కూటమి నేతలు, నియోజకవర్గ, జిల్లా స్థాయి అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.హోంమంత్రి అనితకు రాష్ట్రవ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువగా మారింది. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహా కేబినెట్ సహచర మంత్రులు ఆమెకు ఫోన్ చేసి, సందేశాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. విజయనగరం శాసనసభ్యులు అతిథి గజపతి స్వయంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా ఇన్చార్జ్ మంత్రి అయిన హోంమంత్రి అనితకు ఆ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కూడా హోంమంత్రి క్యాంప్ ఆఫీస్ వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ నేతృత్వంలోని పోలీసుల బృందం స్వయంగా కలిసి విషెష్ తెలిపారు. శాసనసభ్యులు, విశాఖపట్నం, అనకాపల్లికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు, ఎమ్మెల్సీలు సైతం హోంమంత్రిని ఫోన్ చేసి విషెస్ తెలిపారు. హోంమంత్రి అనిత పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని యువకులు పలు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. ఐ టిడిపి,టిఎన్ ఎస్ ఎఫ్,తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసారు. పెద్దఎత్తున యువకులు ఈ రక్తదాన శిభిరంలో పాల్గొన్నారు. అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితవైద్య శిభిరం నిర్వహించగా 300 మంది రక్తదానం చేశారు. పేదలకు మంత్రి అనిత దుస్తులు పంపిణీ చేశారు.

ఇటీవల వారంరోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన



విజేతలకు హోంమంత్రి నగదు బహుమతులు అందజేసి, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

## హిందూ సమాజానికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

### బీజేపీ అధికార ప్రతినిధి రాణీ రుద్రమ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హిందూ సమాజానికి మాజీ మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాని రుదద్రమ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదద్రమ మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన కేటీఆర్ గారు ఆ బాధలో బీజేపీ నాయకులపై అనవసర విమర్శలు చేస్తున్నారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్లు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత భారతీయ జనతా పార్టీపై ఆరోపణలు చేస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్ రాములవారి అక్షింతలపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ, చివరకు దేవుడిని కూడా రాజకీయాల్లోకి తీసుకురావడం సిగ్గుచేటు అని అన్నారు. కరీంనగర్ సభలో కేటీఆర్ అహంకారంతో మాట్లాడారు. అయోధ్యనుంచి అక్షింతలు రాలేదని, తెలంగాణలో రేషన్ బియ్యాన్ని ఇంటింటికి పంచి బీజేపీ అధికారంలోకి వచ్చిందని తప్పుడు ఆరోపణలు చేశారు. అయోధ్యలో ఉన్నది బాలరాముడి గుడి లేదా సీతారాముల గుడి అన్న విషయం కేటీఆర్ కి తెలియదు. అక్కడి నుంచి అక్షింతలు వస్తే, వాటిని తలంబ్రాలు అంటూ హేళన చేశారు. తెలంగాణలోని రేషన్ బియ్యాన్ని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలుగా ప్రజలకు పంచారంటూ హిందూ సమాజాన్ని కించపరిచేలా మాట్లాడారు. రంజాన్ సందర్భంగా ముస్లింలను శాంతిపరిచే ఉద్దేశంతో, హిందూ దేవుళ్లను కించపరిచేలా కేటీఆర్ గారు చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానం చెప్పాలి. కేసీఆర్, కేటీఆర్ వంటి నాయకులతో పాటు, కాంగ్రెస్ నాయకులు కూడా హిందుత్వాన్ని హేళన చేస్తూ బీజేపీపైన విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల సమయంలో ముస్లింల ఓటుబ్యాంకు కోసం హిందూ దేవుళ్లను, హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడటం దారుణం అని అన్నారు. కేటీఆర్, బియ్యం తింటే ఆహారం అవుతుంది. అదే బియ్యాన్ని పసువు కలిపి, భగవంతుడి ఆశీర్వాదంగా స్వీకరించితే అక్షింతలవుతాయి. అయోధ్యలో రాములవారి గుడి నిర్మాణానికి కోట్లాది మంది విరాళాలు ఇచ్చి, 500 ఏళ్ల తర్వాత హిందువులు పండుగ చేసుకున్నారు. అలాంటి పవిత్రమైన సందర్భాన్ని కేటీఆర్ గారు హేళనగా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. కేటీఆర్, ఊరూరా అక్షింతలు పంచి బీజేపీ ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలుచుకుందని విమర్శించారు. అయితే, ఇటీవల ముగిసిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ 2 స్థానాలు గెలుచుకుంది. బీఆర్ఎస్ పార్టీకి అయితే పోటీ చేసేందుకు కూడా మోహం రాలేదు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 2 నుంచి 8 ఎంపీ స్థానాలకు పెరిగింది. ఒక ఎమ్మెల్యే స్థానం నుంచి 8 మంది ఎమ్మెల్యేలకు, ఒక ఎమ్మెల్సీ స్థానం నుంచి 3 ఎమ్మెల్సీ స్థానాలకు బలపడింది. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి, ఎంపీ ఎన్నికల్లో గుండుసున్నా తెచ్చుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని స్థితికి దిగజారింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొంగల ముఠాలుగా మారాయి. కాళేశ్వరం స్కాం, లిక్కర్ స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న రాజకీయ నాయకులు కలిసి కుట్రలు చేస్తున్నారు. అయినా కేసీఆర్ ను దొంగనోట్ల నిందితుడు అని విమర్శించింది మేం కాదు. పీసీసీ మాజీ అధ్యక్షులు వి. హనుమంతరావు కేసీఆర్ను దొంగనోట్ల మంత్రిగా సాగనంపుదాం అంటూ ఆరోపించారు.

# రాష్ట్రంలో ఆయుష్ సేవల విస్తృతికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు



- భారీ స్థాయిలో ఉన్న ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- ఆయుష్ డిస్పెన్సరీల్లో 50 శాతం డాక్టర్ల కొరత
- దేశవిదేశాల్లో ఈ సేవల పట్ల ఆసక్తి పెరుగుతున్నా గత ప్రభుత్వం నిర్లక్ష్యంపై మంత్రి ఆందోళన
- ఆఖరి మూడేళ్లలో గత ప్రభుత్వం జాతీయ ఆయుష్ మిషన్ కింద చేసిన ఖర్చు శూన్యం
- కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన ఖర్చు రూ.41 కోట్లు
- పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు చేపట్టాలన్న మంత్రి

అమరావతి : దేశవిదేశాల్లో ఆయుస్ సేవల(ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హోమియోపతి) పట్ల ఆదరణ పెరుగుతున్నా గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ సేవలు కుదేలవడం పట్ల వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆందోళన వెలుబుచ్చి, పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈ సేవల విస్తృతికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు.

వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో సోమవారం నాడు రాష్ట్రంలో ఆయుష్ సేవల పరిస్థితిపై సంబంధిత ఉన్నతాధికారులతో రెండు గంటల పాటు విస్తృతంగా చర్చించి పలు ఆదేశాలిచ్చారు.

ఆయుష్ డిస్పెన్సరీలు, ఆసుపత్రులు, కాలేజీల్లో నెలకొన్న భారీ సిబ్బంది కొరతపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి ఖాళీల భర్తీకి నిర్దిష్ట కాలంలో ప్రణాళికల్ని చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1188 ఆయుష్ డిస్పెన్సరీల్లో డాక్టర్ల కొరత 50 శాతం మేర ఉన్నట్లు నేటి సమీక్షా సమావేశంలో వెల్లడయ్యింది. ఈ ఖాళీల సత్వర భర్తీకి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా నియామకాలు చేపట్టాలని సూచించారు. 601 డిస్పెన్సరీలు ఆయుష్ విభాగం ఆధీనంలో నడుస్తుండగా మరో 587 జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా నిర్వహించబడుతున్నాయి వీటితో పాటు 8 ఆసుపత్రులతో కలిపి ప్రతి నెలా 1,63,405 మంది వివిధ ఆయుష్ ఓపీ సేవల్ని పొందుతున్నారు. నెలవారీగా దాదావు 1500 మంది ఇన్పేషెంట్ సేవల్ని పొందుతున్నారు. కోవిడ్ అనంతరం ప్రజల్లో ఆయుష్ సేవల పట్ల ఆసక్తి బాగా పెరిగినందున ఈ సేవల్ని ప్రస్తుత స్థాయి నుంచి భారీగా పెంచాలని మంత్రి శ్రీ సత్యకుమార్ ఆదేశించారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

2021 నుండి అధికారం నుండి దిగిపోయేదాకా గత ప్రభుత్వం మూడేళ్ల పాటు జాతీయ ఆయుష్ మిషన్ కింద ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, అట్టి నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఆయుష్ సేవలు దెబ్బతిన్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మిషన్ కింద ఖర్చులో గత రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద 40 శాతం నిధుల్ని ఇవ్వకపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన అన్నారు. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఆయుష్ మిషన్ కింద రూ.41 కోట్లకు పైగా ఖర్చు చేసిందని మంత్రి వివరించారు.

పలు ఆయుష్ డిస్పెన్సరీలు నిర్వహించబడుతున్న భవనాల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వీటి పునర్నిర్మాణం, మరమత్తుల కోసం దాతల సాయాన్ని కోరాలని అధికారులకు సూచించారు. ఆయుష్ డిస్పెన్సరీల్లో వైద్యులు, సహాయక సిబ్బంది నిర్దిష్ట సమయం మేరకు విధులకు హాజరయ్యేలా చూడాలని, హాజరు విషయంలో నెలవారీ నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు.

ఆంగ్ల వైద్యానికి లొంగని కొన్ని వ్యాధులకు సంబంధించి భారతీయ వైద్య విధానంలో పరిష్కారాలున్నందున అట్టి వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి, ఆయుష్ సేవల్ని అందించి వాటి ఫలితాల్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు.

క్రియాన్ పూర్తికి రెండేళ్ల గడువు

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వెలుగు చూడని ప్రతిష్ఠాత్మకమైన క్రియాన్ ( సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ యోగా, ఆయుర్వేద అండ్ నేచురోపతి) నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేసేలా తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గత కూటమి ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చయ్యే ఈ కేంద్రానికి గన్నవరం సమీపంలోని కొండపావులూరు వద్ద స్థలాన్ని కేటాయించగా, గత ప్రభుత్వం ఆ స్థలాన్ని దారిమళ్లించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుంటూరు జిల్లాలో తాజాగా స్థలాన్ని కేటాయించింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు, ఆయుష్ కమీషనర్ డాక్టర్ డి.మంజుల, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలి

### టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణలోని పలు జిల్లాల్లో గత రెండు రోజులుగా పెద్ద యెత్తున్న అకాల వర్షాలు వడగండ్ల వాన రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ నేత ఎస్ .కృష్ణ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల తో కలిసి ఆయన మాట్లాడారు. తీవ్ర వడగళ్ల వర్షాలతో వందల ఎకరాల్లో కోతకు వచ్చిన పంటలు నష్టపోయాయని తెలిపారు. ముఖ్యంగా వరీ, పత్తి పసువు, గోధుమ, సజ్జలు, జొన్న, మొక్కజొన్న, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నివుణులు హెచ్చరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం రైతులను జాగృతం చేయడం లో విఫలం చెందిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి గాని ఆ శాఖకు చెందిన అధికారులు నేటికీ ఒక అంచనా అధికారిని కూడా పంపకుండా కాలయాపన చేయడం ద్వారా రైతులకు నష్టం జరిగిందన్నారు. అలాగే గతంలో ఇదే రీతిలో గత ప్రభుత్వం రైతులకు రైతు భరోసాతో గత ప్రభుత్వం ఎకరాకు రూ8. వేలు ఇస్తే..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..రూ.15.వేలు ఇస్తా అని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చిపోయారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం 6.గ్యారంటీ లను ప్రకటించిన విధంగా వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని దశరథ్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

- ఇన్వెస్ట్ మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థంగా తీర్చిదిద్దాలి
- ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు!
- ఎంఎస్ఎమ్ఈలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం
- 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం



అమరావతిః రాష్ట్రంలో 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పునరుద్ఘాటించారు. ఉండవల్లి నివాసంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటుచేసిన మంత్రుల ఉపసంఘం రెండో సమావేశం జరిగింది. ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు వివిధ ఎంఓయూల స్థితిగతులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ.8,73,220 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5,27,824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంత్రుల ఉపసంఘం ఛైర్మన్ హోదాలో మంత్రి లోకేష్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇన్వెస్ట్ మెంట్ ట్రాకర్ పోర్టల్ ను సమర్థంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. భూకేటాయింపులు, అనుమతులకు సంభందించిన అన్ని వివరాలు ట్రాకర్ లో ఉంచాలన్నారు.

పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ప్రతిబంధకంగా మారిన విధానాల్ని సంస్కరిస్తామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయంగాను, దేశంలోనూ ఉన్న అన్ని పెద్ద కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింతగా విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని, వారికి ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారు.

వారికి అవసరమైన భూకేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలు త్వరితగతిన మంజూరు చేయాలి. ఎంఎస్ఎమ్ఈ రంగంలో పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఎంఎస్ఎమ్ఈలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం. ఐటీఐ, పాలిటెక్నిక్ ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలి. పోర్టుల అభివృద్ధిపైనా దృష్టి కేంద్రీకరించాలి. టూరిజం రంగంలో పెట్టుబడులు ఆకర్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

మైనింగ్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంపైనా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఉన్నతాధికారులు అజైయ్ జైన్, ఎన్.యువరాజ్, కాటమనేని భాస్కర్, ప్రవీణ్ కుమార్, సాయికాంత్ వర్మ,

ఎమ్.అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
KAIKALUR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
25.06.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground floor, D.No.3-66-1,
Kapu Bazar, Kaikaluru, Eluru District,
Andhrapradesh State, Pin - 521333.
Phone No - 08677222232/ 09188904198/ 08138911014.
Email id - mgkai1928@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
MYLAVARAM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
24.06.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground floor, D.No. 14-18,
SVS Plaza, Beside Union Bank,
Mylavaram, NTR District,
Andhra Pradesh State, Pin - 521 230.
Phone No - 08659 223221/ 09188904207/ 08138911176.
Email id - mgmyl2286@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise




అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 5 లక్షల మంది ఇమ్మిగ్రెంట్స్ హోదాను రద్దు చేయాలని ప్రకటించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం ముఖ్యంగా భారతదేశం, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ వలస విధానాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో ఉద్యోగాల కోసం, విద్య కోసం వెళ్ళిన భారతీయులు ఎక్కువగా ఉన్నారు. హెచ్ వన్ బి వీసా, గ్రీన్ కార్డు హోల్డర్లను కలుపుకుని లక్షలాది మంది భారతీయులు అమెరికాలో పని చేస్తున్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయ ప్రభావాన్ని గమనిస్తే భారతీయుల పంపిణీ చేసే విదేశీ కరెన్సీ (రెమిటెన్స్ ) భారీగా తగ్గిపోతుంది. భారతీయ కుటుంబాల ఆదాయానికి ఇది పెద్ద దెబ్బ. అమెరికాలో ఉద్యోగం కోల్పోయిన వారు భారతదేశానికి తిరిగి రావాల్సి వస్తుంది. అయితే, భారత్లో వారికి తగినంత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయా? అనేది పెద్ద ప్రశ్న. అమెరికాలో పనిచేసే అధిక శాతం భారతీయులు ఐటీ రంగానికి చెందినవారే. వారికి అమెరికా కంపెనీలు ఇచ్చే అవకాశాలు తగ్గిపోతే, భారతీయ ఐటీ కంపెనీలపై కూడా దీని ప్రభావం పడుతుంది. అమెరికాలో చదువుకునే భారతీయ విద్యార్థులు విద్యానంతరం ఉద్యోగ అవకాశాల కోసం ఆశపడతారు. కానీ ఇలాంటి ఇమ్మిగ్రేషన్ నియంత్రణ వల్ల, వారు ఇతర దేశాలకు మారిపోవడం లేదా తిరిగి భారత్ రావడం తప్పనిసరిగా మారుతుంది.

## ట్రంప్ వలసల నిరోధనతో మేధో వలసలు తగ్గిపోతాయా?

బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు కూడా ఇదే పరిస్థితి ఏర్పడుదతుంది ఎందుకంటే అమెరికాలో వారి ప్రాతినిధ్యం గణనీయంగా ఉంది. ఎక్కువ మంది మెక్సికన్ వలసదారులు అమెరికాలో ఉన్నారు. వారిపై గట్టి ఆంక్షలు వస్తే, అమెరికాలో వ్యవసాయ, నిర్మాణ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. అమెరికాలో పని చేసే చైనా ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను అర్థంతరంగా నిలిపేయాల్సి వస్తుంది. ఒకవేళ ట్రంప్ మార్గాన్ని ఇతర దేశాలు అనుసరిస్తే,ప్రపంచం మీద దీని ప్రభావం అనేక కోణాల్లో ఉంటుంది. అమెరికా, కెనడా, యూరోపియన్ దేశాలు భారతదేశం, చైనా, మెక్సికో వంటి దేశాల నుండి నైపుణ్యాలు పొందుతున్నాయి. వలసలు ఆగిపోతే, వారికి శాస్త్రీయ, వైద్య, సాంకేతిక రంగాల్లో నైపుణ్యం గల వారు దొరకడం కష్టమవుతుంది. చాలా దేశాలు వలసదారుల పైనే ఆధారపడి ఉంటాయి. నైపుణ్య సామర్థ్యాలు ఉన్నవారు వెళ్ళకపోతే, ఆ దేశాల పరిశ్రమలు నెమ్మదిస్తాయి. దేశాల మధ్య వాణిజ్యం, సహకారం తగ్గిపోతుంది.

కాకపోతే దీని వల్ల బ్రెయిన్ డ్రెయిన్ సమస్యకు ఒక పరిష్కారం లభిస్తుంది. అధిక విద్యావంతులైన, నైపుణ్యం ఉన్న వ్యక్తులు ఒక దేశం నుండి మరొక దేశానికి వలస వెళ్లి అక్కడ సేవలు అందించడమే బ్రెయిన్ డ్రెయిన్ (మేధో వలస). మెరికా, యూరోప్ వంటి దేశాలకు వెళ్లే తెలివైన వ్యక్తులు తమ స్వదేశంలోనే ఉండిపోతే, దేశ అభివృద్ధికి దోహదం చేస్తారు. వలస వెళ్ళే యువత స్వదేశంలోనే స్టార్టప్లను ప్రారంభించే అవకాశాలు పెరుగుతాయి. నైపుణ్యాలు కలిగిన వ్యక్తులు దేశంలోనే మిగిలి ఉంటే, పరిశోధన, అభివృద్ధి రంగాలు అభివృద్ధి చెందుతాయి.ట్రంప్ తీసుకున్న ఇమ్మిగ్రేషన్ నియంత్రణ చర్యలు ప్రపంచవ్యాప్తంగా కల్లోలానికి దారితీసే అవకాశం ఉంది. అన్ని దేశాలు ఇలాంటి విధానాలను అనుసరిస్తే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుంది, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అయితే, అదే సమయంలో, బ్రెయిన్ డ్రెయిన్ తగ్గి, అభివృద్ధి చెందుతున్న దేశాల మేధస్సును అక్కడే నిలిపేందుకు ఉపయోగపడే అవకాశమూ ఉంది.

ఇక ఈ నిర్ణయం ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే తీరును గమనిస్తే, వలసదారులు ఎక్కువగా పనిచేసే దేశాల్లో వారి రాక తగ్గిపోతే, ఆ దేశాల ఆర్థిక వృద్ధి మందగిస్తుంది.ప్రపంచ మార్కెట్లు వలసదారులపై ఆధారపడి ఉంటాయి. వాళ్ల రాక తగ్గిపోతే, ఉత్పత్తి తగ్గిపోతుంది.అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మిక లోటు ఏర్పడి, ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. అమెరికాలో వలసదారులు ముఖ్యమైన రంగాల్లో పని చేస్తున్నారుబీ ఆరోగ్య సంరక్షణ, ఐటీ, వ్యవసాయం, నిర్మాణం ఆ రంగాల్లో కొన్ని.వలసలు తగ్గిపోతే, ఈ రంగాల్లో కార్మికుల కొరత ఏర్పడి, వ్యయాలు పెరుగుతాయి.అమెరికా స్టార్టప్లు, టెక్ కంపెనీలు ఎక్కువగా విదేశీ నైపుణ్యాలను ఆశ్రయిస్తాయి. నైపుణ్య లోటుతో, ఆ రంగాల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఇక ఈ నిర్ణయ ప్రభావాన్ని అంతర్జాతీయ రాజకీయ,సామాజిక సంబంధాల కోణాల్లో గమనిస్తేబీ అమెరికా ఇమ్మిగ్రేషన్ను ఇలా తగ్గించుకుంటూ పోతే, ఇతర దేశాలతో సంబంధాలు దెబ్బతింటాయి.అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ పౌరుల కోసం అమెరికాతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి దీని వల్ల కష్టం అవుతుంది. ఇతర దేశాలు కూడా అమెరికా పౌరులకు వీసా పరిమితులను పెంచే అవకాశముంది. అమెరికాలో వలసదారుల సంఖ్య తగ్గిపోతే, వివిధ జాతుల సమాహారం తగ్గి, సాంస్కృతిక వైవిధ్యం తగ్గిపోతుంది.శ్రమదారుల కొరత వల్ల, స్థానిక ప్రజలపై అధికంగా పని భారం పడుతుంది.వలసదారులపై ఉన్న ఆధారపడిన సంఘాలు, కమ్యూనిటీలు దెబ్బతింటాయి. ట్రంప్ తీసుకున్న ఇమ్మిగ్రేషన్ నియంత్రణ చర్యలు ప్రపంచవ్యాప్తంగా కల్లోలానికి దారితీసే అవకాశం ఉంది. అన్ని దేశాలు ఇలాంటి విధానాలను అనుసరిస్తే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుంది, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అయితే, అదే సమయంలో, బ్రెయిన్ డ్రెయిన్ తగ్గించి, అభివృద్ధి చెందుతున్న దేశాల మేధస్సును అక్కడే నిలిపేందుకు ఉపయోగపడే అవకాశమూ ఉంది. సమతుల్య విధానమే ప్రపంచానికి అవసరం.ఇప్పటివరకు ప్రపంచాన్ని తన సంచలన నిర్ణయాలతో అతలాకుతలం చేస్తున్న ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అమెరికా ఇక పూర్తిగా ఒంటరిదైపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది.దీని వల్ల సూపర్ పవర్ గా ప్రపంచంలోనే ప్రత్యేక హోదాను అనుభవిస్తున్న అమెరికా ప్రతిష్టకు కూడా ఇది ఒక ప్రమాదంగా మారవచ్చు. కాకపోతే ట్రంప్ అవకాశానికి,వ్యాపార ప్రయోజనాలకు తగ్గట్టు మారే నేత కనుక ఇలాగే ట్రంప్ ఉంటాడన్న కచ్చిత అభిప్రాయానికి వచ్చే అవకాశాలు కూడా లేవు. ఏదేమైనా ట్రంప్ వల్ల ప్రపంచ దేశాలన్నీ కూడా తమ పంథాను మార్చుకోవడం మాత్రం తప్పక జరిగేదే!

# వక్ఫ్ బోర్డుల ఆధిపత్యం తగ్గడం దేశానికి మేలేనా?

- ముస్లిం సమాజానికి సేవ చేయడానికి ఈ బోర్డు ఏర్పాటు
- రాను రాను ఇందులోకి ప్రవేశించిన రాజకీయాలు
- అధికారాలను స్వలాభాలకు వాడుకున్న కొందరు నేతలు
- నియంత్రణకు ప్రయత్నించినప్పుడ ల్లా ప్రభుత్వంపై నిరసనలు
- వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించిన కమిటీ
- ఇవి పార్లమెంటు సంయుక్త కమిటీ ముందుకు పంపే ఆస్కారం
- ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలోనే సభ ముందుకు వచ్చే అవకాశః




తేజస్వి
హైదరాబాద్

'వక్ఫ్'అనేది ఇస్లామిక్ చారిటబుల్ ట్రస్ట్, ఇది ముస్లిం సమాజానికి సేవ చేయడానికి, ముఖ్యంగా మసీదులు, మదర్సాలు, సమాధులు, మరియు ఇతర సామాజిక సేవా సంస్థల నిర్వహణ కోసం స్థాపించబడింది. వక్ఫ్ ఆస్తులు సాధారణంగా విక్రయించబడవు, బహుమతిగా ఇవ్వబడవు లేదా వారసత్వంగా ఇవ్వబడవుబీ అవి శాశ్వతంగా సమాజ సేవ కోసం ఉద్దేశించబడతాయి. భారతదేశంలో వక్ఫ్ ఆస్తులను నియంత్రించడానికి పలు చట్టాలు అమల్లోకి వచ్చాయి. వక్ఫ్ చట్టం, 1954: ఇది వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించి మొదటి సమగ్ర చట్టం.వక్ఫ్ చట్టం, 1995: ఈ చట్టం ద్వారా వక్ఫ్ బోర్డులు స్థాపించబడ్డాయి, వాటి అధికారాలు, బాధ్యతలు నిర్వచించబడ్డాయి.వక్ఫ్ (సవరణ) చట్టం, 2013: ఈ సవరణ ద్వారా వక్ఫ్ ఆస్తుల రక్షణ, నిర్వహణ మరింత బలపడింది. 2025లో, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలను ప్రతిపాదించింది. ఈ సవరణల ముఖ్య ఉద్దేశాలు:వక్ఫ్ ఆస్తుల గుర్తింపు, నమోదు ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడం,వక్ఫ్ బోర్డుల నిర్వహణలో ప్రొఫెషనలిజాన్ని తీసుకురావడం, వక్ఫ్ ఆస్తుల అక్రమ ఆక్రమణలను అడ్డుకోవడం.

కానీ, ఈ సవరణలు ముస్లిం సమాజంలో కొన్ని అనుమానాలు, భయాలను కలిగించాయి. వక్ఫ్ ఆస్తుల స్వతంత్రత, సమాజ హక్కులు, సవరణలపై అస్పష్టత విషయాలలో ముస్లిం వర్గాలు ఈ సవరణలను వ్యతిరేకిస్తున్నాయి. సవరణల ద్వారా ప్రభుత్వ నియంత్రణ పెరుగుతుందని, ఇది వక్ఫ్ ఆస్తుల స్వతంత్రతను తగ్గిస్తుందని భావిస్తున్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవని, వాటిపై ప్రభుత్వ హస్తక్షేపం సమాజ హక్కులను హరించవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సవరణలు స్పష్టంగా వివరించబడలేదని, ఇది భవిష్యత్లో సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించారు. వీటిని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు. కమిటీ చేసిన సిఫార్సులను కూడా అందులో చేర్చిన తరువాత బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెడతారని భావిస్తున్నారు. అయితే తమ సిఫార్సులను సమర్పించేందుకు మరింత సమయాన్ని కోరాలని కమిటీ భావిస్తోంది.ఈ ఆస్తుల నిర్వహణ చూస్తున్న మేనేజ్మెంట్ అవినీతికి పాల్పడకుండా అడ్డుకునేందుకు చట్టంలో మార్పులు తప్పనిసరి అని నరేంద్ర మోదీ ప్రభుత్వం చెబుతోంది. ముస్లిం సమాజం కూడా సంస్కరణల కోసం డిమాండ్ చేస్తోందని అంటోంది.కానీ ఈ మార్పులు రాజకీయ ప్రేరేపితమని ప్రతిపక్షాలు, అనేక ముస్లిం సంఘాలు ఆంటున్నాయి. మైనార్టీల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని ఆరోపిస్తున్నాయి.ఈ బిల్లును మొదట ఆగస్టులో పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు. తర్వాత దాన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించారు. వీటిని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు. కమిటీ చేసిన సిఫార్సులను కూడా అందులో చేర్చిన తరువాత బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెడతారని భావిస్తున్నారు.

అయితే తమ సిఫార్సులను సమర్పించేందుకు మరింత సమయాన్ని కోరాలని కమిటీ భావిస్తోంది.ఈ ఆస్తుల నిర్వహణ చూస్తున్న మేనేజ్మెంట్ అవినీతికి పాల్పడకుండా అడ్డుకునేందుకు చట్టంలో మార్పులు తప్పని సరి అని నరేంద్ర మోదీ ప్రభుత్వం చెబుతోంది. ముస్లిం సమాజం కూడా సంస్కరణల కోసం డిమాండ్ చేస్తోందని అంటోంది.కానీ ఈ మార్పులు రాజకీయ ప్రేరేపితమని ప్రతిపక్షాలు, అనేక ముస్లిం సంఘాలు ఆంటున్నాయి. మైనార్టీల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని ఆరోపిస్తున్నాయి.ఈ బిల్లును మొదట ఆగస్టులో పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు. తర్వాత దాన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు.

భారతదేశంలో వక్ఫ్ సంప్రదాయం 12వ శతాబ్దంలో మధ్య ఆసియా నుంచి వచ్చిన ముస్లిం పాలకులైన ఢిల్లీ సుల్తానుల పాలనతో మొదలైంది.ఈ ఆస్తులన్నింటినీ 1995 వక్ఫ్ చట్టం ప్రకారం రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులు నిర్వహించాలి. ఈ బోర్డులో ప్రభుత్వం నియమించే వ్యక్తులతో పాటు ముస్లిం ప్రజా ప్రతినిధులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు, ఇస్లామిక్ స్కాలర్లు, వక్ఫ్ ప్రాపర్టీస్ మేనేజర్లు ఉంటారు.

సవరణల ముందు వక్ఫ్ వక్ఫ్ బోర్డులు స్వతంత్రంగా పనిచేసేవి, ప్రభుత్వ హస్తక్షేపం తక్కువగా ఉండేది.వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో కొన్ని సమస్యలు, అక్రమ ఆక్రమణలు ఉన్నప్పటికీ, సమాజం వాటిని పరిష్కరించుకునేది.

వివాదాస్పద అంశం వక్ఫ్ ఆస్తుల యాజమాన్యంపై సవరణల ప్రభావమే. ముస్లిం సమాజం నియంత్రణలో ఉన్న చారిత్రక మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికలు తదితర ఆస్తుల భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమవుతోంది.వక్ఫ్ ఆస్తులు గతంలోనే ముస్లిం సమాజం చేతిలోకి వచ్చాయి, తరతరాలుగా వాటిని వారు స్వయంగా నిర్వహించుకుంటున్నారు. అయితే, చాలా మంది తమ ఆస్తులను వక్ఫాకు ఇచ్చినప్పటికీ, వాటికి సంబంధించిన అధికారిక ధృవపత్రాలు లభ్యంకాలేని పరిస్థితి ఉంది. కొన్నిటికి సంబంధించి వ్రాతపూర్వక రికార్డులు లేకుండా, నోటిమాట పైనే దానం చేయబడింది.

1954 వక్ఫ్ చట్టం ప్రకారం, ఇటువంటి పత్రాలు లేని ఆస్తులను "వక్ఫ్ బై యూజర్" కేటగిరీలోకి చేర్చారు. కానీ తాజా సవరణ బిల్లులో ఈ నిబంధనను తొలగించడంతో, వాటి భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ ఆస్తుల యాజమాన్యం ఏమవుతుందో స్పష్టత లేకుండా పోయింది, తద్వారా ముస్లిం సమాజంలో అనేక అనుమానాలు, ఆందోళనలు పెరిగాయి.

వక్ఫ్ ఆస్తులు దేశవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయల విలువ గల భూములను కలిగి ఉన్నాయి. అయితే, ఈ ఆస్తుల నిర్వహణపై వివాదాలు, అక్రమ వినియోగం, ఆక్రమణల సమస్యలు గత కొన్నేళ్లుగా ఉధృతంగా ఉన్నాయి. ఈ సవరణ ద్వారా:ఆస్తుల లెక్కింపు, గణాంకాలు స్పష్టంగా ఉంటాయి.వివాదాస్పద లేదా అక్రమంగా ఆక్రమించబడిన వక్ఫ్ భూముల వివరాలను ఓపెన్ డేటా రిజిస్ట్రీలో ఉంచే అవకాశం ఉంటుంది.ప్రభుత్వ నియంత్రణ పెరగడంతో అక్రమ లావాదేవీలు తగ్గి, అసలు లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. ఈ చర్యల వల్ల, దేశవ్యాప్తంగా భూఅధికార పరిపాలన మెరుగుపడి, సంసిద్ధత పెరుగుతుంది

భారతదేశంలో వక్ఫ్ ఆస్తులపై సాగుతున్న వివాదాల వల్ల వాటిని సక్రమంగా ఉపయోగించుకునే అవకాశం చాలా తక్కువ. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం వాటిని మరింత సమర్థవంతంగా నిర్వహించగలుగుతుందని ఆశిస్తోంది.ప్రభుత్వం అవసరమైనచోట ఆస్తులను మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగించగలదు.అక్రమ లావాదేవీలను అడ్డుకోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరుగుతుంది.వక్ఫ్ భూములను పరిశ్రమల అభివృద్ధికి, స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల కోసం సమర్థవంతంగా ఉపయోగించవచ్చు.ఇవి దేశ ఆర్థిక వ్యవస్థకు లబ్ధి చేకూర్చే చర్యలు కావచ్చు.

# భారీగా పెరుగుతున్న జనాభా దేనికి సంకేతం

- ఉత్తరాదిన క్షణ క్షణం పెరుగుతున్న జనాభా
- దక్షిణాదిన కుటుంబ నియంత్రణ పాటించడమే శాపమా?
- నియోజకవర్గాల డీలిమిటేషన్ కోసం జనాభా లెక్కలే ప్రాతిపదిక
- ప్రభుత్వ నిబంధనలు పాటించడం దక్షిణాదిరాష్ట్రాలకు శాపమైన వైనం
- ఈ క్రమంలోనే డిలిమిటేషన్పై గళం విప్పుతున్న విపక్షాలు




తరిగోపుల నారాయణస్వామి
9490738499

1.38 బిలియన్లకు పైగా జనాభాతో భారతదేశం ప్రపంచంలో రెండవ అత్యధిక జనాభా కలిగిన దేశం. 2027 నాటికి దేశ జనాభా చైనాను అధిగమిస్తుందని అంచనా వేయబడింది. భారతదేశ జనాభా వృద్ధి రేటు సంవత్సరానికి 1.2%, ఇది ప్రపంచ సగటు కంటే ఎక్కువ.రాష్ట్రాల వారీగా జనాభా దృశ్యం

1. ఉత్తరప్రదేశ్లి: 230 మిలియన్లకు పైగా జనాభాతో, ఉత్తరప్రదేశ్ భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2030 నాటికి రాష్ట్ర జనాభా 300 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.
2. మహారాష్ట్రలి: భారతదేశంలో 120 మిలియన్లకు పైగా జనాభాతో మహారాష్ట్ర రెండవ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2030 నాటికి రాష్ట్ర జనాభా 150 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.
3. బీహార్లి: భారతదేశంలో 120 మిలియన్లకు పైగా జనాభాతో బీహార్ మూడవ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2030 నాటికి రాష్ట్ర జనాభా 150 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.
4. పశ్చిమ బెంగాల్లి: పశ్చిమ బెంగాల్ భారతదేశంలో నాల్గవ-అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం, 90 మిలియన్లకు పైగా జనాభా ఉంది. 2030 నాటికి రాష్ట్ర జనాభా 120 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.
5. ఆంధ్రప్రదేశ్లి: 50 మిలియన్లకు పైగా జనాభాతో భారతదేశంలో ఐదవ-అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. 2030 నాటికి రాష్ట్ర జనాభా 70 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

డీలిమిటేషన్ ప్రభావం

జనాభా ప్రాతిపదికన పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియను డీలిమిటేషన్ అంటారు. చివరి డీలిమిటేషన్ కసరత్తు 2008లో జరిగింది, తదుపరి కసరత్తు 2026లో జరగనుంది. 1. ఉత్తరప్రదేశ్లి: ఉత్తరప్రదేశ్లో డీలిమిటేషన్ కసరత్తు ఫలితంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు, ముఖ్యంగా రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతంలో ఏర్పడుతుందని భావిస్తున్నారు. 2. బీహార్లి: బీహార్లో డీలిమిటేషన్ కసరత్తు ఫలితంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు, ముఖ్యంగా రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతంలో ఏర్పడుతుందని భావిస్తున్నారు. 3. పశ్చిమ బెంగాల్లి: పశ్చిమ బెంగాల్లో డీలిమిటేషన్ వ్యాయామం ముఖ్యంగా రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతంలో కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు దారి తీస్తుందని భావిస్తున్నారు.

సవాళ్లు మరియు అవకాశాలు

1. లిజనాభా పెరుగుదలలి: భారతదేశ జనాభా పెరుగుతూనే ఉంటుందని అంచనా వేయబడింది, ఇది దేశంలోని వనరులు, మౌలిక సదుపాయాలు మరియు సేవలపై ఒత్తిడి తెస్తుంది. 2. పట్టణీకరణలి: భారతదేశ జనాభా మరింతగా పట్టణీకరణ చెందుతోంది, దీనికి పట్టణ ప్రాంతాల్లో కొత్త మౌలిక సదుపాయాలు, సేవలు మరియు సౌకర్యాల అభివృద్ధి అవసరం. 3. డెమోగ్రాఫిక్ డివిడెండ్లి: భారతదేశ జనాభా సాపేక్షంగా చిన్నది, జనాభాలో 65% కంటే ఎక్కువ మంది 35 ఏళ్లలోపు ఉన్నారు. ఈ డెమోగ్రాఫిక్ డివిడెండ్ భారతదేశానికి యువ మరియు ఉత్పాదక శ్రామిక శక్తి యొక్క ప్రయోజనాలను పొందే అవకాశాన్ని అందిస్తుంది. 4. విద్య మరియు నైపుణ్యాలులి: జనాభా డివిడెండ్ యొక్క ప్రయోజనాలను పొందేందుకు, భారతదేశం విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలి, దాని యువ జనాభా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడేలా చేస్తుంది. దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో డీలిమిటేషన్ సమస్య నిజంగా మండుతున్న సమస్య. ప్రధాన ఆందోళన ఏమిటంటే, 2026లో ప్రారంభం కానున్న డీలిమిటేషన్ కసరత్తు ఈ రాష్ట్రాలకు కేటాయించిన లోక్సభ సీట్ల సంఖ్య తగ్గడానికి దారితీయవచ్చు ,ఎందుకంటే ప్రతి రాష్ట్ర జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుంది మరియు ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు తక్కువ జనాభా వృద్ధి రేటును కలిగి ఉన్నాయి. ఫలితంగా, ఉత్తరప్రదేశ్, బీహార్ మరియు మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ సీట్లు పొందవచ్చని అంచనా వేయబడింది, అయితే దక్షిణాది రాష్ట్రాలు తె కోల్పోవచ్చు. తమిళనాడు ముఖ్యమంత్రి %వీఖ% స్టాలిన్, డీలిమిటేషన్ కసరత్తుపై తన వ్యతిరేకత గురించి గళం విప్పారు, తమ జనాభా పెరుగుదల నియంత్రణను విజయవంతంగా నిర్వహించే రాష్ట్రాలకు జరిమానా విధించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ చర్యను సవాలు చేయడానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య ఐక్య ఫ్రంట్కు కూడా ఆయన పిలుపునిచ్చారు.

ఈ అంశం లోక్సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంపై ఆందోళనకు దారితీసింది. ప్రస్తుతం, దక్షిణాది రాష్ట్రాల్లో లోక్సభలో 129 సీట్లు ఉన్నాయి, ఇది మొత్తం సీట్లలో 24%, అయితే, జనాభా ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు చేస్తే, దక్షిణాది రాష్ట్రాలు దాదాపు 26 సీట్లను కోల్పోవచ్చు, వాటి ప్రాతినిధ్యాన్ని దాదాపు 19% కి తగ్గించవచ్చు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు గారు కూడా జనాభా తగ్గుదల మీద ఆందోళన వ్యక్తం చేస్తూ, జనాభా పెరుగుదల ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజేస్తూ, జనాభాను పెంచాలని ప్రజలకు వివిధ రకాల సభలలో తెలియజేస్తున్నారు

, డీ లిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రభావం తగ్గడానికి దారితీస్తుందని పేర్కొంది. డీలిమిటేషన్ అంశం దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ విధానాలపై చర్చకు కూడా దారితీసింది. క్షీణిస్తున్న జనాభా పెరుగుదల రేటును ఎదుర్కోవడానికి ,రాష్ట్రాలు ఎక్కువ మంది పిల్లలను కనేలా కుటుంబాలను ప్రోత్సహించాలని ,కొందరు నాయకులు సూచించారు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయానికి జరిమానా విధించకూడదని ,దక్షిణాదిన ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, మేధో సంపత్తి గల వర్గాలు కూడా పేర్కొంటున్నాయి .మొత్తంమీద, దక్షిణ భారతదేశంలో డీలిమిటేషన్ సమస్య ఒక సంక్లిష్టమైన మరియు ప్రస్తుత చర్చనీయాంశమైన సమస్య, ఇది ప్రాతినిధ్యం, జనాభా నియంత్రణ మరియు రాజకీయ ప్రభావం గురించి ఆందోళనలకు దారితీసింది. భారతదేశ జనాభా పరిస్థితి సంక్లిష్టమైనది మరియు చైతన్యవంతమైనది, వివిధ రాష్ట్రాలు ప్రత్యేక సవాళ్లు మరియు అవకాశాలను ఎదుర్కొంటున్నాయి. డీలిమిటేషన్ కసరత్తు దేశం యొక్క ఎన్నికల దృశ్యంపై గణనీయమైన ప్రభావాలను కలిగి ఉంటుంది మరియు జాగ్రత్తగా ప్రణాళిక మరియు అమలు అవసరం. భారతదేశ జనాభా అందించిన సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించడానికి, దేశం విద్య, నైపుణ్యాల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది, అదే సమయంలో స్థిరమైన మరియు సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# స్వరూపానందకు ఏమీ కర్మము

యాగాలకు మహిమలుంటే ఎన్నోయాగాలుచేసిన స్వరూపా నందకు ,ఈప్రభుత్వ ము తనుఆక్రమించిన భూములనుస్వాధీనం చేసుకుంటుందిఅని తెలియదా ??స్వరూపానంద దగ్గరే ఆపొద్దు.ఇంకాముందుకుపోండి. ప్రభుత్వభూములను ఎవరైతే ఆక్రమించారో వాటినన్నిటిని స్వాదీనం చేసుకోవాలి. సన్యాసులు అంటేనే సర్వసంగ పరిత్యాగులము అని చెప్పుకుంటారు.ఎందుకుపనికిరాని పొరంబోకులు ఈరోజు మేము సన్యాసులము , బాబాలము , పీఠాధిపతులము అనిచెప్పుకొని , ముఖాన బూడిద పూసుకుని , కాషాయగుడ్డలు వేసుకొని , ప్రభుత్వభూములు ఆక్రమించి అశ్రమాలపేరుతో ఏమి చేస్తున్నారో చూస్తున్నాము .ఒక దేరాబాబా , ఒక రాంపాల్ బాబా , ఒక ఆశారాం బాబా , ఒక నిత్యానంద ఇలాంటివారందరు జైళ్లలో ఊచలు లెక్కబెడుతున్నారు. నిత్యానంద దేశం వదలిపారిపొయ్యాడు.నిజంగాసన్యాసులు అయితే బిక్షందేహి అని అడుక్కోవాలి. కటికనేలమీద పడుకోవాలి . కామక్రోధమాద మాత్సర్యాలను వదలాలి. యెంత దూరమైనా నడచివెళ్లాలి.అది నిజమయిన సన్యాసుల లక్షణము.మరి స్వరూపానంద నిజమయిన సన్యాసి అయితే కోట్లాది రూపాయలు ఎందుకు ? వందలఎకరాల భూములుఎందుకు ? వందిమాగధులు ఎందుకూ ? రాజకీయాలు ఎందుకూ ? ఏసీ కార్లుయేందుకు ? రాజభవనాలనుమరపించే ఆశ్రమాలెందుకు ? ఎప్పటినుండో రాజశ్యామల యాగం అంటు చేస్తున్నాడు కదా !! వాటివలన ఫలితము ఎమిటి ?

ఇన్ని యాగాలు చెసాడు గదా ! అయన ఆక్రమించిన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనము చేసుకుంటుందని ఏయాగము చెప్పలేదా ? గ్రహించలేకపోయాడా !! జగన్ మరలఁగెలుస్తాడని చెప్పాడు .ఓడిపోయాడు . అక్కడ కెసిఆర్ గెలుస్తాడని చెప్పాడు .ఓడిపోయాడు .

ప్రస్తుతప్రభుత్వం అయన ఆక్రమణలను స్వాదీనం చేసుకుంటుంది . సంతొషం. మరి రాష్ట్రంలో ఇంకా చాలమంది బాబాలు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమలు నిర్మించి మోసంచేస్తూన్నారు . అధికారులు , ఆశ్రమాలవారు ఒకటై కోట్లాదిరూపాయల ప్రభుత్వభూములను దొంగస్వాములకు దారాదత్తం చేస్తున్నారు .అలాంటివారిలో ముఖ్యంగా తిరుపతిజిల్లా బిఎన్ కండ్రిక మండలం కల్లి వెట్టు గ్రామము దగ్గర సర్వేనంబరు 295 లొని కోట్లాదిరూపాయలవిలువగలిగిన అంజూర్ అటవీభూములను 21 ఎకరాలు భూమిని కల్కి ట్రష్టు వారు ఆక్రమించి ఆశ్రమం పేరుతొ మోసంచేస్తున్నడు.అక్కడ పెద్దపెద్ద కట్టడాలు నిర్మించారు. అధ్వనులకు అక్కడి నెమళ్లు , జింకలూ ప్రక్కగ్రామలకు వస్తుంటే వాటిని కుక్కలు చంపుతున్నాయి. పక్కనె ఎర్రచందనం భూములున్నాయి . వాటికీ రక్షణలేదు .

అటవీశాఖ వారు పట్టుంచుకోలేదు .అది రెవిన్యూ భూమి అని అటవీవారు , కాదు అటవి భూమియని రెవిన్యూ వారు ఒకరిమీద ఒకరు చెప్పి తప్పించుకోచూస్తున్నారు.ఆపక్కనే వరదయ్యపాలెం మండలంలో దళితులభూములు కల్కి ఆక్రమించి అశ్రమంపేరుతో 20 సంవత్సరాలనుండి మొసం చేస్తున్నాడు .

నెల్లూరుజిల్లా గుడ్లూరుమండలం చేవూరు దగ్గర రామదూత అనిఒక దొంగస్వామి చెరువుపొరంబోకు భూమిని , అటవీభూముని ఆక్రమించి ఆశ్రమము పేరుతొ మోసంచేస్తూన్నాడు .ఈభూమికి సంబంధించి ప్రిన్సిపల్ సెక్రెటరి ఉషారాణి గారు 2021 ఎప్రిల్ నెలలో అక్రమణభూమిని స్వాదీనం చేసుకొవాలని అదేశించింది. ఇంతవరకు అతీగతి లేదు . వీటిపైగూడ ప్రభుత్వం దృష్టిపెట్టి ఆశ్రమాల గుట్టు రట్టు చెయ్యాలి. తరువాత జగన్ ప్రభుత్వ సమయంలొ అమరావతి కరకట్ట మీద అంతకుముందు ప్రభుత్వము నిర్మించిన వేదికను కూల్చింది.

ఆపక్కనే కరకట్టమీద నిభందనలకు విరుద్దంగా నిర్మించిన ఇస్కాన్ మందిరము , శివక్షేత్రము , గణపతి సచ్చితానంద ఆశ్రమము , మంతెన సత్యనారాయణ అశ్రమము వీటిజోలికి పోలేదు ? ఎందుకని ? చట్టం అందరికీ ఒకటేకదా ?కనుక ఇప్పటిప్రభుత్వం ఈరకమైన అక్రమనిర్మాణాలను కూల్చివేసి , ఆక్రమణ భూములను స్వాధీనము చేసుకోవాలి .

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

# ట్రంప్ బెదిరింపులు.. ముందస్తు ఎన్నికలకు కెనడా ప్రధాని పిలుపు

కెనడాః అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం, విలీన బెదిరింపుల నేపథ్యంలో కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బలమైన ఆధిక్యాన్ని సంపాదించడం కోసం ముందస్తు ఎన్నికలకు మార్క్ కార్నీ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 28న ముందస్తు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారి లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా%ా% ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కన్జర్వేటివ్ పార్టీ ఆఫ్ కెనడాతో తలపడనుంది.

కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో వైదొలిగిన తర్వాత.. ప్రధానమంత్రి బాధ్యతలను ఆర్థిక నిపుణుడైన మార్క్ కార్నీ (60) మార్చి 14న బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉండగా.. ట్రంప్ విధానాన్ని ఎదుర్కొనేందుకు ముందుగా మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. దీంతో ఏప్రిల్ 28న ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం కెనడాలో లిబరల్ పార్టీకి మెజార్టీ ఉన్నా.. బలమైన ప్రభుత్వం ఏర్పాటు దిశగా కార్నీ ఈ నిర్ణయం తీసుకున్నారు. పొరుగున ఉన్న కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మారుస్తానని ట్రంప్ పదే పదే హెచ్చరిస్తున్నారు. ఈ బెదిరింపులను దృష్టిలో పెట్టుకుని మార్క్ కార్నీ ఈ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు.

పార్లమెంట్‌ను రద్దు చేసి ఏప్రిల్ 28న ఎన్నికలు నిర్వహించాలని గవర్నర్ జనరల్‌ను అభ్యర్థించినట్లు కార్నీ తెలిపారు. ట్రంప్ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాలంటే.. బలమైన ప్రభుత్వం అవసరం అని కార్నీ పేర్కొన్నారు.



# విద్యార్థి వీసాలకు అమెరికా కత్తెర..

## ■ 41శాతం దరఖాస్తుల తిరస్కరణ

వాషింగ్టన్ : విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించేందుకు మరింత ఎక్కువ ఇష్టపడుతుంటారు. అలా చాలా దేశాల నుంచి ఏటా ఎంతోమంది విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్తుంటారు. అయితే, గత కొంతకాలంగా ఈ విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41శాతం వీసా దరఖాస్తులను తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే శ్రీఫ్-1 వీసాల తిరస్కరణ దాదాపు రెట్టింపు కావడం గమనార్హం.

అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. ఇందులో 2.79 లక్షల (దాదాపు 41శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు.

అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36శాతం) అప్లికేషన్లకు అధికారులు ఆమోదం తెలపలేదు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. 1.73లక్షల (23శాతం) అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నాటితో పోలిస్తే గతేడాది సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది. అయితే, దేశాలవారీగా తిరస్కరణకు గురైన వారి సంఖ్యను అమెరికా వెల్లడించలేదు. కానీ, గతేడాది డిసెంబరు 9 నాటి వరకు ఉన్న గణాంకాల ప్రకారం.. 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38శాతం తగ్గినట్లు తెలిసింది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి.

బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం.. 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉండటం గమనార్హం.




హెచ్1బీ వీసా వ్యవస్థలో మార్పులు.. పాత రికార్డులన్నీ తొలగింపు

ఏంటీ ఎఫ్-1 వీసా?

ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. అగ్రరాజ్యంలోని విద్యా సంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు- డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు.

# జపాన్లో రెండు కార్చిచ్చుల బీభత్సం



టోక్యోః జపాన్లో రెండు కార్చిచ్చులు బీభత్సం సృష్టిస్తున్నాయి. దావానలం కారణంగా పదుల సంఖ్యలో ఇళ్లు, వేల సంఖ్యలో చెట్లు కాలి బూడిదయ్యాయి. వందల మంది ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇవాహరి నగరంలోని ఎహిమ్ ప్రిఫెక్చర్లోని కొండవాలుపై ఉన్న చెట్లు.. ఓ కార్చిచ్చు కారణంగా కాలిపోతున్నాయి. హెలికాప్టర్ల ద్వారా మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. మరోవైపు ఒకాయమా నగరంలో ఆదివారం చెలరేగిన మంటలతో పలు ఇళ్లు కాలి బూడిదయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులను అధికారులు ఖాళీ చేయించారు.

# బంగ్లాదేశ్లో ఏం జరుగుతుంది..?

## ఢాకాలో భారీగా ఆర్మీ..

## కీలక ఆదేశాలు జారీ చేసిన బంగ్లా ఆర్మీ చీఫ్..

## మహ్మద్ యూనస్పై తిరుగుబాటు..?



ఢాకాః బంగ్లాదేశ్లో పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ప్రస్తుతం రాజధాని ఢాకాలో విస్తృతంగా సైన్యం మోహరించింది. ఇది తిరుగుబాటు ఊహాగానాలను లేవనెత్తుతోంది. ఢాకాలో ఎప్పుడూ లేని విధంగా సైన్యం మోహరించడం చూస్తే ఏదో జరగబోతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.బంగ్లా సైన్యం, బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్స్, పారామిలిటరీ బలగాలు మోహరించబడ్డాయి. వీటికి అదనంగా రాజధాని ఢాకాలో భద్రతను పటిష్టం చేయడానికి సమీప జిల్లాల నుంచి పోలీసు సిబ్బందిని సమీకరించారు. అయితే, ఇలా ఈ బలగాల మోహరింపు హిజ్బుత్-తహ్రీర్, ఇతర ప్రతిపక్ష గ్రూపులు పిలుపునిచ్చిన నిరసనల్లో ఎలాంటి హింస జరగకుండా నిరోధించడానికి అని పైకి చెబుతున్నారు.

అయితే, బంగ్లా దేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఇచ్చిన ఉత్తర్వు మాత్రం సందేహాలను మరింగతగా పెంచుతోంది. వకార్ రెండు కీలకమైన సైనిక కంటోన్మెంట్ల నుంచి దళాల కదలికలను ఆదేశించారు. రాబోయే కొద్ది రోజుల్లో సాయుధ వాహనాలు, సైనికులు ఢాకా చేరుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఘటైల్ కంటోన్మెంట్ పూర్తి హై అలర్ట్లో ఉంచారు. ఇది చూస్తే, సైన్యం నిరసనల నియంత్రణ కన్నా పెద్ద చర్యకు సిద్ధమవుతుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. భారత్తో సన్నిహిత సంబంధాలు, షేక్ హసీనాతో బంధుత్వం ఉన్న ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్కి మహ్మద్ యూనస్తో పడటం లేదని తెలుస్తోంది. యూనస్ ఇస్లామిక్ శక్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పాకిస్తాన్తో చెలిమి చేయడం ఆర్మీ చీఫ్కి నచ్చడం లేదు. పాక్ ఐఎస్ఐ మద్దతు ఉన్న ఒక సైనిక జనరల్ సైన్యంలో తిరుగుబాటు తెచ్చి వకార్ని దించాలనే ప్రయత్నం చేయడం వంటి అంశాలు కూడా వకార్ని అలర్ట్ చేశాయి. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్పై అణచివేత చర్యల్ని ఆయన వ్యతిరేకించారు. మహ్మద్ యూనస్కి బలమైన సందేశం ఇవ్వడానికి సైన్యాన్ని కదిలించినట్లు తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాలలో వర్ష సూచన



గత కొద్దిరోజుల నుంచి వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచి కొట్టాయి. 40 డిగ్రీలకు పైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి.ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# నాగ్‌పుర్ అల్లర్ల నిందితుడి ఇళ్లు కూల్చివేత



నాగ్ పూర్ : నాగ్పుర్లో ఇటీవల చెలరేగిన హింసకు కారణమైన కీలక నిందితుడు ఫహీమ్ ఖాన్ కు చెందిన అక్రమ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది. సోమవారం ఉదయం అతడి రెండతస్థుల నివాసంతో పాటు మరికొన్ని అక్రమ నిర్మాణాలను నాగ్పుర్ మున్సిపల్కాఖ అధికారులు కూల్చివేశారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినందు వల్ల వాటిని కూల్చివేశామన్నారు.

యశోధరనగర్ సంజయ్ బాగ్ కాలనీలో ఉన్న ఫహీమ్ ఇల్లు ఆయన తల్లి పేరున రిజిస్టరైనట్టు అధికారులు తెలిపారు. భవనానికి ఎటువంటి మంజూరు ప్రణాళిక లేదని, మొత్తం నిర్మాణం అనధికారికంగా జరిగిందని పేర్కొన్నారు. ఎంఆర్టీపీ చట్టం కింద కూల్చివేసినట్టు తెలిపారు. ఇక కూల్చివేత జరిగిన ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. డ్రోన్లతో ఆ ప్రాంతంపై నిఘా పెట్టారు. బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ఎవరూ లోనికి రాకుండా చర్యలు తీసుకున్నారు.

మార్చి 17న నాగ్పుర్లో కొందరు మతపరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. మతపరమైన వస్తువులు దహనం చేసినట్లు కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు సమాచారాన్ని, వదంతులను వ్యాప్తి చేయడం వల్ల ఈ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఫహీమా న్ సహా ఆరుగురిపై దేశద్రోహం కేసును నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు 200 మంది నిందితులను గుర్తించామని, మరో వెయ్యి మందిని సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించే పనిలో ఉన్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. మరోవైపు, మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్లో ఉన్న మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఇంతకుముందు పలు సంఘాలు ఆందోళన నిర్వహించాయి. దీంతో ఔరంగజేబు సమాధి వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఔరంగజేబు స్మారకానికి ఇరువైపుల ఇనుప రేకులను, కంచెను ఏర్పాటు చేశారు.

# తమిళనాడులోకి జనసేన ఎంట్రీ ?



చెన్నై : దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు.

పవన్ కళ్యాణ్గ త కొద్ది రోజులుగా తమిళనాడులో సైతం హల్చల్ చేస్తున్నారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన వ్యవస్థ కావాలని పోరాట బాట పట్టినప్పుడు తమిళనాడు నుంచి ఎక్కువగా విమర్శలు వచ్చాయి. తమిళ నేతలంతా పవన్ పై వ్యక్తిగత కామెంట్లకు సైతం దిగారు. నటుడు ప్రకాష్ రాజ్ అయితే బిజెపి అజెండా అంటూ అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న హిందీ భాష పై జరిగిన వివాదంలో కూడా పవన్ తమిళ నేతల తీరును తప్పు పట్టారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు.

**తమిళ మీడియాకు ఇంటర్వ్యూ..**

ఇటీవల వరుసగా తమిళ నేతలతో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో.. ఓ తమిళ టీవీ పవన్ కళ్యాణ్ ను ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో తన జనసేన తమిళనాడులో విస్తరిస్తానని తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. ఇటీవల పిఠాపురం జనసేన ఆవిర్భావ సభలో పవన్ హిందీ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దుతున్నారని తమిళనాడులో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు మిస్ ఫైర్ అయ్యాయి. ఈ క్రమంలో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. హిందీ నిర్బంధంగా నేర్పించాలనే విధానానికి తాను కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను స్వచ్ఛందంగానే తమిళంతో పాటు హిందీని నేర్చుకున్నట్లు తెలిపారు.

**ఇంగ్లీష్ మాదిరిగానే హిందీ**

మరోవైపు పవన్ హిందీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాష నేర్చుకోవడానికి లేని భయం.. దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకని పవన్ ప్రశ్నించారు. నేతలు హిందీలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని మాత్రం విమర్శిస్తుంటారని తప్పు పట్టారు పవన్. మరోవైపు తమిళనాడులో బిజెపి తప్పకుండా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పవన్. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చునని చెప్పారు. భవిష్యత్తులో తన జనసేన సైతం తమిళనాడులో విస్తరించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

**తమిళనాడులో పెరుగుతున్న అభిమానులు**

ఇటీవల జరుగుతున్న పరిణామాలతో తమిళనాడులో జనసేనను అభిమానించేవారు పెరుగుతున్నారు. తమిళనాడు రాజకీయాల్లో భిన్న పరిస్థితుల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సైతం జై కొట్టిన వారు ఉన్నారు. అందుకే పవన్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీకి తమిళనాడులో కూడా విపరీతమైన అభిమానులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలను తమిళనాడు వాసులు ఎక్కువగా వాచ్ చేస్తుంటారు. డబ్బులు అవసరం ఉన్నన్ని రోజులు నటిస్తానని కూడా చెప్పుకున్నారు పవన్ కళ్యాణ్. రాజకీయాలతో పాటు సమానంగా సినీ కెరీర్ కొనసాగుతుందని.. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లో జనసేన విస్తరించనునట్లు కూడా చెప్పారు పవన్.

# ఎంపీలకు భారీగా జీతాలు, అలవెన్స్‌ల పెంపు



న్యూఢిల్లీ : పార్లమెంట్ సభ్యుల(లోక్ సభ, రాజ్యసభ) జీతభత్యాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ గెజిట్ ఇప్పుడు విడుదలైనా.. 2023 ఏప్రిల్ 1 నాటి నుంచే వారి జీతాల పెంపు అమలులోకి వస్తుందని ప్రకటించింది. అంటే జీతాల పెంపుతోపాటు.. దాదాపు రెండేళ్ల అరియర్స్ ని కూడా ఎంపీలు అదనంగా అందుకోబోతున్నారనమాట.

ఇది కేవలం జీతంలో పెరుగుతల మాత్రమే ఇక రోజువారీ ఇచ్చే అలవెన్స్ 2వేల రూపాయలనుంచి 2500 రూపాయలకు పెంచారు. అంటే పెరిగిన జీతంతోపాటు అలవెన్స్ ని కూడా కలుపుకుంటే భారీగానే ఈ పెరుగుదల వర్తించబోతోంది.

**పెన్షన్లు కూడా..**

మాజీ ఎంపీలకు ఇస్తున్న పెన్షన్ ని కూడా కేంద్రం సవరించింది. ఇప్పటి వరకు మాజీ ఎంపీలకు నెలకు రూ.25వేలు ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.31వేలకు పెంచారు. మాజీ ఎంపీలలో కొందరికి పెన్షన్ భారీగా పెరగబోతోంది. ఒక దఫా పార్లమెంట్ సభ్యుడిగా పనిచేస్తే నెలకు రూ.31వేలు పెన్షన్ ఇస్తారు. అంతకు మించి ఆయన పని చేసిన ప్రతి సంవత్సరానికి అదనంగా రూ.2500 ఇస్తారు. గతంలో అదనపు సంవత్సరానికి లభించే మొత్తం రూ.2వేలుగా ఉండేది. ఇప్పుడు దాన్ని 2500 రూపాయలకు పెంచారు.

**అదనపు ప్రయోజనాలు..:**

ఇక పార్లమెంట్ సభ్యులకు జీత, భత్యాలతోపాటు మరికొన్ని అదనపు ప్రయోజనాలు కూడా ఉంటాయి. పార్లమెంట్ నియోజకవర్గ ఖర్చులకోసం నెలకు రూ.70వేలను అదనపు అలవెన్స్ గా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ అలవెన్స్ తోపాటు ఎంపీ ఆఫీస్ నిర్వహణ కోసం కూడా భారీగానే నిధులిస్తుంది. ఆఫీస్ మెయింటెనెన్స్ ఇతరత్రా ఖర్చులకోసం నెలకు 60వేల రూపాయలు కేంద్రం ఇస్తుంది. అద్దె భత్యం గరిష్టంగా రూ.2 లక్షలుగా ఉంది. రవాణా భత్యం కూడా ఎంపీలకు ఇస్తారు. రోడ్డుపై ప్రయాణం చేస్తే కిలోమీటర్ కు 16 రూపాయల చొప్పున బిల్లులు పెట్టుకునే అవకాశం ఉంది. రైలులో ప్రయాణం చేయాలంటే ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్ లో ఉచిత ప్రయాణం ఎంపీలకు అందుబాటులో ఉంటుంది. ఏడాదిలో 34సార్లు ప్రభుత్వ ఖర్చుతో విమాన ప్రయాణం చేసే అవకాశం ఎంపీలకు ఉంది. ఇవి కాకుండా మెడికల్ అలవెన్స్ లు, ఉచిత విద్యుత్, ఉచిత తాగునీటి సౌకర్యం కూడా ఎంపీలకు ఉంటుంది. స్మార్ట్ ఫోన్లు వచ్చేసి కాల్స్, డేటా వ్యయం బాగా తగ్గినా కూడా ఎంపీలకు మాత్రం దానికి కూడా బిల్లులు పెట్టుకునే అవకాశం ఉంది. గతంలో ఇచ్చిన ఈ వెసులుబాటుని ఇంకా ప్రభుత్వం మార్చలేదు.

**చివరిగా 2018లో..**

ఎంపీలుగా తీసుకునే జీత భత్యాలతోపాటు కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, ప్రధానికి ఇతర ప్రత్యేక వెసులుబాట్లను కేంద్రం కల్పిస్తోంది. అదనపు అలవెన్స్ లు తీసుకునే అవకాశం వీరికి ఉంది. ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం వ్యయ, ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు పెంచారు. చివరిసారిగా ఎంపీల జీత భత్యాలను 2018లో పెంచారు. ఆ తర్వాత కరోనా ఇబ్బందులు, ఇతరత్రా వ్యవహారాలతో పెరుగుదలను వాయిదా వేసుకుంటూ వచ్చారు. చివరికి ఇప్పుడు ఎంపీల జీతాల పెంపుపై ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం విశేషం. అయితే ఈ పెంపుని 2023 ఏప్రిల్ నుంచి అమలు చేయడం మరో విశేషం.

# కేరళ బీజేపీ అధ్యక్షుడిగా రాజీవ్ చంద్రశేఖర్




తిరువనంతపురంః మాజీ కేంద్ర మంత్రి, టెక్నోక్రాట్ నుండి రాజకీయ నాయకుడిగా మారిన రాజీవ్ చంద్రశేఖర్ సోమవారం కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేరళలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడుతూ.. కేరళలో బీజేపీ నేతృత్వంలోని కూటమిని విజయపథంలో నడిపించే బాధ్యత తనకు అప్పగించారని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధిస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఈ బాధ్యతను స్వీకరించడం తనకు గర్వంగా ఉందని చెప్పారు. “నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు హైకమాండ్కు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా మరియు ఇతరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు” అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కోసం ప్రాణాలను త్యాగం చేసిన మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కార్యకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. వారి అంకితభావం తన భవిష్యత్ ప్రయాణంలో మార్గదర్శక శక్తిగా పనిచేస్తుందని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. కేరళలో బిజెపి ప్రభావం పెరుగుతున్న తరుణంలో ఇటీవలి లోక్సభ ఎన్నికలలో పార్టీ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. “బిజెపి ఎల్లప్పుడూ కార్మికుల పార్టీ, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుంది” అని ఆయన అన్నారు. మరోవైపు.. కేరళలోని వామపక్ష ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. అప్పులపై ఆధారపడి రాష్ట్రం ఎంతకాలం మనుగడ సాగించగలదని ప్రశ్నించారు. “రాష్ట్రం రుణాలపై ఎక్కువగా ఆధారపడి ఉంది, విద్యార్థులు విదేశాలకు ఎందుకు వెళ్లాల్సి వస్తోంది, కొత్త చొరవలు ఎందుకు లేకపోవడం?” అనే అంశాలను ఆయన ప్రశ్నించారు. “కేరళ అభివృద్ధి స్తంభించిపోయింది. సవాళ్లు మిగిలి ఉన్నాయి, రాష్ట్రం స్థితిగతులు మార్చడమే బిజెపి లక్ష్యం. యువతకు అవకాశాలు లేకుండా ఉండటం అనేది పెద్ద సమస్య” అని రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేరళలో పెట్టుబడులు ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలు సృష్టించడానికి బిజెపి కృషి చేస్తుందని ఆయన తెలిపారు.చంద్రశేఖర్ 60 ఏళ్ల వయస్సులో రెండు దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఈ పదవి పొందారు. ఆయన ఎలక్ట్రానిక్స్, ఐటీ, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, జల్ శక్తి శాఖల కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు. అలాగే.. ఆయన రాజ్యసభ సభ్యుడిగా కర్ణాటక నుండి మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. 2024 లోక్సభ ఎన్నికల్లో తిరువనంతపురం నుండి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రశేఖర్.. కాంగ్రెస్ నేత శశి థరూర్ చేతిలో 16,077 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం

# కొలీజియం కీలక నిర్ణయం



దిల్లీ: దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసం లో భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో జస్టిస్ వర్మ వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. దీనిపై కేంద్రం ఆమోదం లభించాక తుది ప్రకటన వెలువడనుంది.న్యాయమూర్తి అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చినట్లు వార్తలు రావడంతో సుప్రీం కోర్టు కొలీజియం ఈ అంశంపై అత్యవసరంగా విచారణ ప్రారంభించింది. జస్టిస్ యశ్వంత్వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు ఇదివరకే పేర్కొంది. అయితే ఆ నిర్ణయంపై కొలిజియం లోని కొందరు సభ్యుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఇదిలా ఉంటే.. ఈ రోజు దిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ కీలక ప్రకటన చేసింది. ఆయనను న్యాయపర మైన విధులకు దూరంగా ఉంచుతూ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అది అమల్లో ఉంటుందని తెలిపింది. కానీ ఇంతలోనే కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది.

**అవి నోట్ల కట్టలే!** జస్టిస్ వర్మ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. దిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈమేరకు స్పష్టం చేశారు. తాను గానీ, తన బంధువులు గానీ ఎటువంటి నోట్ల కట్టలను గదిలో ఉంచలేదని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా దీనిని పేర్కొన్నారు. తమ నగదు ఉపసంహరణలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ యాప్లను వాడతామని, కార్డులతో లావాదేవీలు జరుపుతామని వివరించారు. తాము ఆ గదిని.. సాధారణంగా ఉపయోగంలో లేని ఫర్నిచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచడానికి వాడతామని తెలిపారు. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. మూడు తరాలుగా ఆయన కుటుంబం గురించి తనకు తెలుసని పేర్కొన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
మంగళవారం
25 మార్చి 2025




## రక్షణ దళాల కాళ్లక్రింద

# మావోల మందుపాతర

### 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామన్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

### 120 మంది మావోయిస్టులు ఎన్కౌంటర్లలో మృతి చెందినా తగ్గని నక్సల్స్

**దేశంలో 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చెయ్యాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చేందుకు భద్రతా దళాలు ఆపరేషన్ లను ఉద్ధృతం చేశాయి. గత మూడు నెలల వ్యవధి లోనే దాదాపు 120 మంది మావోయిస్టులు వేర్వేరు ఎన్కౌంటర్ లలో మృతి చెందారు. అయితే, యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ రక్షణ దళాలకు మందుపాతరలు సవాల్ గా మారు తున్నాయి. ఇటీవల కాలంలో ఛత్తీస్గఢ్ లో ఐఈడీ పేలుళ్లు, స్వాధీనం ఘటనలు పెరిగాయి. మరోవైపు సిగ్నల్స్ ద్వారా దూరం నుంచి పేల్చగల రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీలూ లభ్యమవుతుండటం కలవరం రేపుతోంది.**



వేసవి కాలంలో అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉండటంతో ఇదే అదనుగా వారు ఉండే ప్రాంతాలకు దగ్గరగా క్యాంపులు ఏర్పాటు చేసుకుంటూ ఏరివేత చేపట్టాలని భద్రతా సిబ్బంది భావిస్తున్నారు. మావోయిస్టుల సంఖ్య చాలా వరకు తగ్గడంతో నేరుగా పోరాడకుండా మందుపాతరలతో వారు పోలీసులకు సవాలు విసు–రుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్గఢ్లో మందుపాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020–22లో సెక్యూరిటీ క్యాంపులకు 3–7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023–24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020–21తో పోలిస్తే 2022–24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గతేడాది కాలంలో ఛత్తీస్గఢ్, ఝార ండ్లలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కుపైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ %ఖీూదీ%లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్దీ ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.

ఇటీవల కాలంలో రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ బీరు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపుర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. అది 50 కిలోల మేర ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆర్సీఐఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్గఢ్లో మందు–పాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020–22లో సెక్యూరిటీ క్యాంపులకు 3–7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023–24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020–21తో పోలిస్తే 2022–24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గత ఏడాది కాలంలో ఛత్తీస్గఢ్, ఝార ండ్లలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కుపైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్వోబీ)లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్దీ ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.

**ఆర్సీఐఈడీల ముప్పు..!**

ఇటీవల కాలంలో 'ఆర్సీఐఈడీ'ల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ గాజు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపుర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఆర్సీఐఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే.. దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

**రక్షణ దళాలకు "హై అలర్ట్"**

మావోయిస్టుల టీసీవోసీ (టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్) సమీపిస్తున్న నేపథ్యంలో.. ఛత్తీస్గఢ్, ఝార ండ్లలో ఐఈడీ దాడుల విషయంలో రక్షణ దళాలకు "హై అలర్ట్" జారీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. వేసవిలో అడవి పరిస్థితులను అనుకూలంగా మలచుకుని భద్రతాదళాలపై దాడులు చేసేందుకు మావోయిస్టులు టీసీవోసీ చేపడతారు. "మావోయిస్టులను నిర్మూలించాలన్న టార్గెట్కు అనుగుణంగా బలగాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా బస్తర్లోని మారుమూల ప్రాంతాలకూ చొచ్చుకెళ్తున్నాయి. కొత్త క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాయి. మరోవైపు.. ఆయుధాల కొరతతో మావోయిస్టులు ప్రత్యక్ష దాడులకు వెనుకంజ వేస్తున్నారు. బలగాలకు భారీ నష్టం చేకూర్చే లక్ష్యంతో మందుపాతరల మార్గాన్ని ఎంచుకుంటున్నారు" అని ఓ అధికారి తెలిపారు.

**నిన్న కాక మొన్న**

: చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నం నేషనల్ హైవేపై గొర్లనాల వద్ద పోలీసుల పికప్ వాహనాన్ని ఆదివారం సాయంత్రం మావోయిస్టులు మందుపాతరతో పేల్చారు. అయితే వాహనం ముందుకు వెళ్లిన తర్వాత మందుపాతర పేలడంతో పెను ప్రమాదం తప్పగా.. ఇద్దరు జవాన్లు స్వల్పంగా గాయపడ్డారు. మందుపాతర పేల్చిన అనంతరం నక్సల్స్ కాల్పులు జరపడంతో అలర్ట్ అయిన జవాన్లు సైతం ఎదురుకాల్పులు జరిపారు. దీంతో నక్సల్స్ అడవిలోకి పారిపోయారు. తర్వాత గాయపడిన జవాన్లను బీజాపూర్ హాస్పిటల్కు తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ అదనపు బలగాలను సంఘటనా స్థలానికి తరలించారు. జవాన్లను సురక్షితంగా సమీప బేస్ క్యాంప్నకు తీసుకొచ్చారు.

**బీజాపూర్ జిల్లాలో పట్టివేత**

భద్రత బలగాల వరుస దాడులతో తీవ్రంగా నష్టపోతున్న మావోయిస్టు పార్టీ ప్రతీకారం తీర్చుకునేందుకు భారీ స్కెచ్ వేసింది. భద్రత బలగాలను మట్టుబెట్టేందుకు భారీ మందుపాతరను ఏర్పాటు చేసింది. భద్రత బలగాలు దానిని గుర్తించి నిర్వీర్యం చేయడంతో మావోయిస్టుల స్కెచ్ బయట పడింది. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గల బాసగూడ నంచి ఆవపల్లికి మార్గంలో గల నేషనల్ హైవేపై గల కల్వర్టు కింద ఈ మందుపాతర లభ్యమైంది. దీనిని ముందే గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానిక పోలీసులతో పాటు భద్రత దళాలు ఊపిరి పీల్చుకున్నాయి.

## తొమ్మిది మంది జవాన్లు మృతి



ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాటుకానికి పాల్పడ్డారు. ఇందులో భాగంగా.. కుత్రు అటవీ ప్రాంతంలో 15 మంది భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాత్ర పెట్టి పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయని అంటున్నారు. ఈ ఇంప్రొవైస్డ్ ఎక్స్ పోజివ్ డివైజెస్ (ఐఈడీ) పేలిన సమయంలో ఆ వాహనంలో 15 మంది ఉండగా.. తీవ్రంగా గాయపడినట్లు చెబుతున్న మిగిలిన ఆరుగురిని బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. జవాన్లు ప్రయాణిస్తున్న వ్యాన్ కుత్రు అటవీ ప్రాంతంలోని ఓ మార్గం వద్దకు రాగానే.. భారీ మందుపాతరను మావోయిస్టులు పేల్చారు. దీంతో.. ఆ రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఇక భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనం తుక్కుతుక్కైపోయింది. ఆపరేషన్ అనంతరం తిరిగి వెళ్తుండగా దారిలో కాపు కాసిన మావోలు ఈఐడీని పేల్చినట్లు చెబుతున్నారు. ఛత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ – దంతేవాడ జిల్లా సరిహద్దులోని దక్షిణ అబుజ్ మర్ అటవీ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ జరిగిందని అబిజీ తెలిపారు. నారాయణ పూర్, జగదల్ పూర్, కొండగావ్, దంతేవాడ జిల్లాలకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్జీ) బృందాల సమన్వయంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్.టీ.ఎఫ్.) దీన్ని నిర్వహించింది!





